


# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
99493 60937,
9100900931



ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 26 ఎడిటర్ : పాలగోని రాజేష్ బుధవారం 19 -02-2025 పేజీలు : 8 వెల : 4-00


# సైబర్ నేరాల నియంత్రణకు అధిక ప్రాధాన్యం

- ఎక్కడో ఉండి చేసే నేరాలే సవాల్‌గా మారాయి
- సైబర్ నేరాలను అరికట్టేందుకు 7 కొత్త పోలీసు స్టేషన్లు
- సొమ్ము రికవరీలో సైబరాబాద్ పోలీసుల ముందంజ
- ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు
- 'షీల్డ్ 2025'లో కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్,సూర్యటుడే న్యూస్

నేరాల శైలీ మారుతోంది, దానికి అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాల్సి ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు తెలంగాణలో ప్రత్యేకంగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి అన్నారు. సైబర్ నేరాల పరిష్కారం కోసం హెచ్ఐసిసిలో ఏర్పాటు చేసిన 'షీల్డ్ 2025'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సైబర్ నేరాల్లో కోల్పోయిన సొమ్మును తిరిగి తీసుకురావడంలో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని అన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు గత ఏడాది 7 కొత్త పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేశాం.

మిగతా 2లో

# వేల ఏళ్లుగా సనాతన ధర్మం పరిఢవిల్లుతోంది

## తర్పణాలు వదిలి వస్త్రదానం చేసిన పవన్

## కుంభమేళాకు రావడం అదృష్టమని వ్యాఖ్య



2లో

# స్టార్టప్‌లకు తెలంగాణ ప్రోత్సాహం

## గోయాస్ హబ్ తో అవగాహన ఒప్పందం



వివరాలు 2లో



2లో

# రంజాన్ మాసంలో ప్రత్యేక ఏర్పాట్లు

## అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం

# ఐఎఎస్‌లను అవమానించేలా సిఎం రేవంత్ వ్యాఖ్యలు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



# కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగరాదు

## ఏపి ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలిస్తోంది

## నీటిపారుదలశాఖ మంత్రుల భేటీలోమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి




మిగతా 2లో

హైదరాబాద్, ఫిబ్రవరి

కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగకుండా కేంద్రం తక్షణమే జోక్యం చేసుకోవాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కోరారు. ఏపీ ప్రభుత్వం కృష్ణాజలాలను అక్రమంగా తరలిస్తోందని, కేంద్రం అడ్డుకోవాలన్నారు. జయపురలో కేంద్ర జలశక్తిశాఖ ఆధ్వర్యంలో జరిగిన నీటిపారుదలశాఖ మంత్రుల సమావేశంలో పాల్గొన్న ఉత్తమ్.. నీటి నిల్వ సదుపాయాలు, నీటి సరఫరా నిర్వహణపై ప్రజెంటేషన్ ఇచ్చారు. కృష్ణా జలాల వినియోగాన్ని లెక్కించేందుకు టెలిమెట్రీ ఏర్పాటు చేయాలని కోరారు. 55 కిలోమీటర్ల పొడవునా చేపడుతున్న మూసీ పునరుజ్జీవ, అభివృద్ధి ప్రాజెక్టుకు కేంద్రం నిధులివ్వాలని..




# కెసిఆర్ హయాంలో రైతు దర్జాగా బతికాడు



- ఇప్పుడేమో బిచ్చమేసినట్లుగా రైతుభరోసా
- రుణమాఫీ పేరుతో రైతులకు టోకరా
- 15వేలు అని చెప్పి అన్నదాతలను మోసం చేశారు
- ఏడాది దాటినా ఎవ్వరికీ ప్రయోజనం లేదు
- ఆమనగల్ రైతు ధర్నాలో కెటిఆర్ విమర్శలు



2లో

# సైబర్ నేరాల నియంత్రణకు అధిక ప్రాధాన్యం

(మొదటి పేజి (తరువాయి)




ఒకప్పుడు ఇంట్లో ఉండే సొమ్మును దొంగలు దోచుకొనేవారు.. కానీ ఇప్పుడు ఏక్కడి నుంచి దోపిడి చేస్తున్నారో తెలుసు కోవడం కష్టంగా మారిపోయిందన్నారు. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారు. అయితే నేరం ఎక్కడి నుంచి ఎవరు చేశారో కనుక్కోవడం పెద్ద సవాలుగా మారింది. నేరాల శైలి మారుతోంది. వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలని అన్నారు. దేశంలోనే సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలపడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్‌ను సిఎం రేవంత్ అభినందించారు. తెలంగాణను నంబర్ వన్ సైబర్-సేఫ్ స్టేట్‌గా మార్చడానికి కలిసి పనిచేస్తున్న మీ అందరినీ ఇక్కడ కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నారని ఒక అంచనా. ఇది మన ఆర్థిక వ్యవస్థకు, మన పౌరులకు ముప్పు. ఈరోజుల్లో ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం ఏర్పడుతుంది. సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు... మా ప్రభుత్వం నిపుణులు, ఎఐ సంస్థలతో కలిసి పనిచేయడానికి, అన్ని రకాల వనరులు సమకూరుస్తోంది.మనం తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్ గా మార్చాల్సి ఉందన్నారు. 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయాలని ప్రతీ ఒక్కరినీ కోరుతున్నా.. ఇది 24/7 సైబర్ హెల్ప్‌లైన్ అని అన్నారు. పూర్తిస్థాయిలో పనిచేసే సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి అంకితమైన సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని సిఎం అన్నారు. ఈక్రమంలో సమాజంలో వస్తున్న సవాళ్లను ఎదుర్కోవడానికి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సైబర్ క్రైం ను నియంత్రించడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉంది. కానీ సైబర్ క్రైమ్ విభాగాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేరం జరిగిన తరువాత పట్టుకోవడం కాదు.. నేరం జరగకుండా నిరోధించేలా చూడాల్సి ఉందన్నారు. కొంతమంది సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ను ప్రచారం చేస్తున్నారు. ఫేక్ న్యూస్ తో పాటు ఆర్థిక నేరాలను కూడా నిరోధించాల్సిన అవసరం ఉంది. సైబర్ క్రైమ్ నియంత్రణలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుదామని అన్నారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. 'సాంకేతికతతో మరిన్ని అవకాశాలు లభిస్తాయి. అయితే దానితో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డీప్‌ఫేక్, ర్యాన్సమ్‌వేర్, మాల్‌వేర్ వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. సాంకేతికత రెండు వైపులా పదును ఉన్న కత్తిలాంటిది. సైబర్ దాడుల వల్ల ఎన్నో వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. ఇటీవల ఎయిమ్స్‌పై సైబర్ దాడి జరిగింది. అమెరికాలో జరిగిన సైబర్ దాడితో విమాన రాకపోకలు స్తంభించాయి. సైబర్ నేరాల వల్ల రూ.15 వేల కోట్లను భారత్ నష్టపోతోంది' అని మంత్రి అన్నారు. 14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు ఈ కాన్‌క్లేవ్‌కు హాజరు కావడం ఆనందంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. 'సైబర్ నేరాలు యూనివర్సల్ ఛాలెంజ్‌గా మారాయి. వీటిని అరికట్టేందుకు ఈ కాన్‌క్లేవ్ ఒక మంచి వేదిక. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితనానికి కేంద్రం అవార్డులు కూడా ఇచ్చింది. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లు సీజ్ చేస్తాం. రూ.183 కోట్లను 18 వేల మంది బాధితులకు అందించాం' అని వివరించారు. ఈ సమావేశంలో 14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ



సమావేశం ఇంత విజయవంతం కావడం చాలా సంతోషంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లను సీజ్ చేశామని.. అందులో రూ.183 కోట్లు 18 వేల మంది బాధితులకు అందించామని పేర్కొన్నారు.

## స్టార్టప్‌లకు తెలంగాణ ప్రోత్సాహం



హైదరాబాద్,ఫిబ్రవరి18స్టార్టప్ ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ఒప్పందం చేసుకుంది. అంత ర్జాతీయ స్టార్టప్ భాగస్వామ్యానికి టీ హబ్, బ్రెజిల్ కు చెందిన గోయాస్ హబ్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం హెచ్‌ఐసీసీలో గో యాస్ హబ్ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అనంతరం టీ హబ్ ఫౌండేషన్ సీఈవో సుజిత్, బ్రెజిల్లోని గోయాస్ స్టేట్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సెక్రెటరీ జోస్ ఫ్రెడెరికో లైరా నెట్టో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంతో తెలంగాణ స్టార్టప్‌లకు బ్రెజిల్‌లో అవకాశాలు, అలాగే బ్రెజిల్ స్టార్టప్‌లకు మన రాష్ట్రంలో అవకాశాలు లభిస్తాయి. ప్రధానంగా అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, అగ్రి-టెక్, హెల్త్ కేర్, బయోటెక్, మైనింగ్ రంగాల్లో పరస్పర సహకారం పంచుకుంటాయి. మార్కెట్ యాక్సెస్ తో పాటు కెపాసిటీ బిల్డింగ్ ఇంక్యుబేషన్, సాంకేతిక భాగస్వామ్యం, పెట్టుబడుల అవకాశాల మెరుగుదల వంటి కీలక అంశాలపై రెండు సంస్థలు కలిసి పని చేస్తాయి. మన దేశంతో పాటు బ్రెజిల్ స్టార్టప్ ఎకో సిస్టమ్‌ల మధ్య సంబంధాలను ఈ ఒప్పందం బలోపేతం చేయనుంది.

## ఐఎఎస్‌లను అవమానించేలా
# సిఎం రేవంత్ వ్యాఖ్యలు

హైదరాబాద్,ఫిబ్రవరి18 రాష్ట్రంలోని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను అవమానపరిచేలా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పచ్చకామెర్ల
వానికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది. మీరు బ్యాగులతో దొరికారని అందరూ మీ లాగానే బ్లాక్‌మెయిల్ దందాలు చేస్తారని సెటిల్‌మెంట్లు, దందాలు చేస్తూ బతుకుతున్నారని అనుకోవడం తప్పు.
ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు మన దేశ ప్రజాస్వామ్యానికి వెన్నెముకలు అని కేటీఆర్ పేర్కొన్నారు. సివిల్ సర్వెంట్స్ అంటే.. కార్యాచరణ రూపొందించడంలో నిష్ణాతులు.. కానీ ఏసీలో ఉండి యాక్షన్ చేసే వారు కాదు. సీఎం రేవంత్ రెడ్డి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను అవమానించేలా మాట్లాడారు. ఆ మాటలు అమర్యాదగా ఉన్నాయని కేటీఆర్ మండిపడ్డారు. అధికార వ్యవస్థ ప్రతిష్టను నాశనం చేసేందుకు సీఎం రేవంత్ నిరంతరం చేస్తున్న ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కేటీఆర్ తెలిపారు.

## కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగరాదు

గంగా, యమునా పునరుద్ధరణ తరహాలో మూసీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని మంత్రి అన్నారు. మూసీ వెంట ట్రంక్, సీవరేజ్ నెట్ వర్క్ కోసం రూ. 4వేల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు గోదావరి జలాలను తరలించే పనులకు రూ. 6వేల కోట్లు ఇవ్వాలని కోరారు. కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు త్వరగా వచ్చేలా కేంద్రం చొరవ తీసుకొని తెలంగాణకు న్యాయం చేయాలన్న ఉత్తమ్.. పాలమూరు - రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, సీతారామసాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపుల పక్రియ త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పనులు కొనసాగుతోన్న సాగునీటి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీతో రుణాలు సమకూర్చాలని, రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల్లో పూడికతీతకు అయ్యే వ్యయాన్ని కేంద్రమే భరించాలని కోరారు.

# కుంభమేళాలో పవన్ దంపతుల పుణ్యస్నానం



ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి18
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సమేతంగా ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో పర్యటించారు. మహా కుంభమేళాలో పాల్గొన్న ఆయన కుటుంబ సభ్యులతో కలిసి త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులిచ్చారు. ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న కుంభమేళాకు సామాన్యభక్తులతో పాటు ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కుమారుడు అకీర నందన్ కూడా తండ్రి వెంటే ఉన్నాడు. ప్రయాగ్ రాజ్ మహాకుంభమేళాలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దంపతులు పుణ్యస్నానం చేశారు. ఈ సందర్భంగా గంగానదికి పవన్ కళ్యాణ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు కుంకుమ, పువ్వులు సమర్పించి పవన్ కళ్యాణ్ దంపతులు హారతి ఇచ్చారు. పితృదేవతలకు తర్పణాలు వదిలి, బ్రాహ్మణులకు వస్త్ర దానం చేశారు. ఇది మనందరికీ గొప్ప అవకాశం అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. మనం భాష లేదా సంస్కృతి విషయంలో భిన్నంగా ఉండవచ్చు, కానీ ఒక మతంగా, మనం అంతా ఒక్కటే. మహా కుంభమేళాను నిర్వహించినందుకు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు. ఇక్కడికి రావాలనేది చాలా దశాబ్దాలుగా నాకున్న అతిపెద్ద కోరిక. ఈరోజు, నాకు ఇక్కడికి వచ్చే అవకాశం వచ్చిందని ఆయన అన్నారు.మహా కుంభమేళాలో భక్తుల ప్రవాహం ఏమాత్రం తగ్గడం లేదు. సోమవారం నాడు కూడా దాదాపు 1.35 కోట్ల మంది స్నానాలు చేశారు. ఇప్పటివరకు 54.31 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. మహా కుంభమేళా నుండి భక్తులను వారి గమ్యస్థానాలకు చేర్చడానికి రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. మరోవైపు, మహా కుంభమేళా మీదుగా ప్రతి గంటకు 8 కి పైగా విమానాలు ఎగురుతున్నాయి. ఈ క్రమంలో విమానయాన సంస్థలు తమ ప్రయాణీకులకు ఏరియల్ వ్యూ ఎక్స్ పీరియన్స్ ఇస్తున్నాయి.

## కెసిఆర్ హయాంలో రైతు దర్జాగా బతికాడు



రంగారెడ్డి,ఫిబ్రవరి18 పదేండ్ల పాటు కేసీఆర్ హయాంలో రైతు ఒక రాజులాగా బ్రహ్మాండంగా బతికాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పదిహేను నెలల కాలంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఎవరికీ న్యాయం చేయలేదు. రైతు రుణమాఫీ, రైతుబంధు, తులం బంగారం, మహిళలకు రూ. 2500 రాలేదు. 420 హామీలిచ్చి దొంగమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాడని విమర్శలు గుప్పించారు. రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్‌లో ఏర్పాటు చేసిన రైతు దీక్షలో కేటీఆర్ ప్రసంగించారు. సొంత నియోజకరవ్గరం, సొంత తాలుకాలో కూడా ఒక్కపని చేయలేదు. సొంతూరికి, మందికి కాలేదు. రైతుబంధు కూడా రాలేదు. టకీటకీమని పైసలు పడలేదు. గత 6 నెలల నుంచి అన్ని జిల్లాల్లో తిరుగుతున్నాం. గత పదేండ్లలో మోటార్లు కాలలేదు.. ట్రాన్స్‌ఫార్మర్లు పేలలేదు. అప్పుడు అప్పు అడిగే పరిస్థితి లేదు. నాట్లు వేసే నాటికి రైతుబంధు పడుతుండే. రేవంత్ రెడ్డి కొత్త పదం పట్టుకుని టకీ టకీమని పడుతాయ్ అన్నాడు. టకీ లేదు టుక్ లేదు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రైతుబంధు కేసీఆర్ బిచ్చమేసినట్లు రూ. 10 వేలు ఇస్తుండు.. నేను రూ. 15 వేలు వేస్తా అన్నాడు. కనీసం 10 శాతం మందికి కూడా రైతుబంధు ఇవ్వలేదు. ఒకేసారి రుణమాఫీ చేస్తా అని అన్నాడు. చారణా కూడా రుణమాఫీ చేయలేదు. 10 శాతం మందికి కూడా బోనస్ పడ లేదు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పాలనతో ఏ వర్గమూ సంతోషంగా లేదని కేటీఆర్‌అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని ఆ పార్టీ నేతలు మళ్లీ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ మోసపోతే ఎవరూ కాపాడలేరన్నారు. 'కేసీఆర్ హయాంలో రైతు రాజులా బతికాడు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక సోనియాగాంధీ పుట్టినరోజు రెండుసార్లు వచ్చింది.. కానీ రుణమాఫీ 25 శాతం కూడా కాలేదు. 35 సార్లు ఢిల్లీ విమానం ఎక్కారు.. 35 పైసలూ తీసుకురాలేదు. అప్పులు కట్టలేదని రైతుల తలుపులు ఎత్తుకెళ్లారు.. రేపో మాపో పుస్తెలతాడు కూడా లాక్కెళ్లిపోతారు. ఓట్ల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయాలి. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అని డ్రామాలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి తెలియదు. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌తో పాటు సొంత ఊరు, అత్తగారి ఊరు కల్వకుర్తిలో ఏమైనా చేశారా? అని అడగడానికి ఇక్కడకు వచ్చాం.

## రంజాన్ మాసంలో ప్రత్యేక ఏర్పాట్లు

హైదరాబాద్,ఫిబ్రవరి18 మార్చి 2వ తేదీ నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసంలో చేయాల్సిన ఏర్పాట్ల పై డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రంజాన్ మాసంలో తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా.. జీహెచ్‌ఎంసీ రంజాన్ నెలలో నగరంలో పరిశుభ్రత విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. మసీదు, ఈద్గాల వద్ద ప్రత్యేక శానిటేషన్ బృందాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీధి దీపాలు మరమత్తులు, తాత్కాలిక లైట్లు ఏర్పాటు చేస్తామని జీహెచ్‌ఎంసీ కమిషనర్ చెప్పారు. అలాగే.. రోడ్ల మరమత్తులు పూర్తి చేస్తామని వెల్లడించారు. మక్కా మసీద్, రాయల్ మాస్క్, మిరాలం ఈద్గా వద్ద ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. రాత్రి సమయంలో దోమల నివారణకు జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ టీం ద్వారా ఫాగింగ్ చేస్తున్నట్లు తెలిపారు. అన్ని డిపాటంమెంట్స్ కలిపి ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారులను నియమించి సమన్వయం చేస్తున్నామని జీహెచ్‌ఎంసీ కమిషనర్ తెలిపారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
బుధవారం 19 ఫిబ్రవరి 2025

# సీపీఐ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మాజి శాసనసభ్యులు ఉజ్జిని యాదగిరిరావు.**



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 18గ్రామస్థాయిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని మునుగోడు మాజీ శాసనసభ్యులు ఉజ్జిని యాదగిరిరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. గ్రామాలలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కంకణ బద్ధులై పని చేయాలన్నారు. ఈనెల 20 నుండి గ్రామ శాఖ కమిటీల ఎన్నిక మార్చి నెలలో మండల మహాసభ నిర్వహించనున్నట్టు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ శాఖ సమావేశాలు నిర్వహించి నూతన కార్యదర్శులను ఎన్నుకోనున్నట్లు పేర్కొన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మండలంలోని ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు పార్టీ నాయకులు పోటీకి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉజ్జిని యుగంధర్ రావు, మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, ఉజ్జిని అంజల్ రావు, కొలుకులపల్లి కొండల్, వెంకటయ్య, శేఖర్, యాదయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో టి డిపి అధిక సభ్యత్వాలు చేసిన 36 మంది అభ్యర్థులకు సన్మానం



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 18
హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో రాష్ట్ర వ్యాప్తంగా నియోజవర్గాల వారిగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు అధికంగా చేసిన 36 మందిని మంగళవారం నాడు సన్మానించిన టీటీడీపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బక్కిని నరసింహులు, టిటిడి బోర్డు మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి, రాష్ట్ర నాయకులు అరవింద్ కుమార్ గౌడ్, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ కృష్ణమాచారి, రాజశేఖర్, సామ భూపాల్ రెడ్డితో పాటు మరి కొంతమంది నాయకులు కలిసి సభ్యత్వ నమోదు చేసిన వాళ్లను సన్మానించారు. అందులో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన టీటీడీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్ ను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు.ఆయనతో పాటు నియోజవర్గానికి చెందిన మరికొంతమంది నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వంతో, కార్యకర్తలను ఉద్దేశించి, పార్టీ బలోపేతానికి పలు సూచనలు చేశారు. గ్రామస్థాయి కమిటీలే కాకుండా, ప్రజా సమస్యలపై ఉద్యమించాలని, అప్పుడే పూర్వ వైభవం వస్తుందని అభిప్రాయపడ్డారు.రవీందర్ చెప్పిన విషయాలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని బక్కిని నరసింహులు తెలిపారు.


# జహీరాబాద్ లో కన్నుల పండుగగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం




సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని మహీంద్రా అండ్ మహీంద్రా కాలనీలో ఉన్న శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం స్వామివారి కల్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. కళ్యాణోత్సవంలో వందలాదిమంది దంపతులు స్వామి వారికి, అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వేద బ్రాహ్మణులు మంత్రోచ్చారణల మధ్య ఎంతో వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. దేవాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 13వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం నిర్వహించిన కళ్యాణోత్సవానికి వేలాది మంది భక్తులు తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు. సాయంత్రం స్వామి వారిని శేష వాహనంపై జహీరాబాద్ పట్టణంలోని వివిధ కాలనీలో ఊరేగింపు నిర్వహించారు. విష్ణు సహస్రనామ పారాయణంతో వివిధ కాలనీలు మారు మ్రోగాయి. ఆలయ కమిటీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్.రాజేష్, ఉపాధ్యక్షులు కే. సంగారెడ్డి, వీరస్వామి, జానారెడ్డి, చంద్రకాంత్ రెడ్డిలు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఘనంగా వర్త్యవత్ రూప్లి బాయ్ ప్రథమ వర్ధంతి వేడుకలు

**మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**





యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 18):. మండల పరిధిలో నంది వనపర్తి మాజీ సర్పంచ్ వర్త్యవాత్ రాజ్ నాయక్ మాతృమూర్తి రూప్లీ బాయ్ ప్రథమ వర్ధంతి వేడుకలను బోల్లిగుట్ట తండాలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, పాచ్యా భాష, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె కుమారుడు రాజు నాయక్, చిన్న వయసులోనే సర్పంచిగా, ఆమె కోడలు వర్త్యావత్ రజిత, యాచారం ఎంపీపీగా, ఎంపిటిసిగా ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు సేవలందించారు. ఆమె కుటుంబాన్ని రాజకీయంగా ఎంతగానో ప్రోత్సహించింది. నిత్యం పేద ప్రజలకి ఆమె కుమారుడు రాజు నాయక్ సేవలందిస్తున్నాడు. సంపాదించిన సగభాగం ప్రజలకి ఆర్థికంగా ఆదుకుంటాడు. ఆమె కుటుంబం అంతా రాజకీయ జీవితానికి అంకితం గా పని చేయాలని ఆమె ఆశయం. అందుకని ఇప్పటికీ పేద ప్రజలకు సేవ చేసుకుంటూ రాజకీయంగా సేవలందిస్తున్నారు. సుమారు ఆమె చనిపోయి సంవత్సరమైన ఆమె ఆత్మకు శాంతి కలగాలని పలువురు నేతలు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మాజీ ఎంపీపీ కుప్పేష్, జర్కొంరాజు, చిక్కుడు గుండాలు, మాజీ సర్పంచ్ మారోజు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ హబీబ్ ద్దు న్, కాలే మల్లేష్, ఆకుల యాదగిరి, కాజు మహమ్మద్, లిక్కి నర్సింహారెడ్డి, జిల్లా రాములు, పాలకూ ర్ల లక్ష్మీపతి గౌడ్, కల్లూరి శివ, మాజీ సర్పంచ్ జగదీష్ నాయక్, బోడ అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగాన్ని కాపాడుకుందాం, ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచుకుందాం





చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 18
వరంగల్,ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గ ఎం ఎల్ సి గా టి పి యు ఎస్ మద్దతుతో పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డికి 1 ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ ఆధ్వర్యం లో చింతపల్లి మండల కేంద్రంలోని అధ్యాపక, ఉపాధ్యాయులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు హాజరయ్యారు.
టీచర్ ఎమ్మెల్సీ చింతపల్లి మండల ఇంచార్జీ శివర్ల రమేష్ యాదవ్ మాట్లాడుతూ పాత ప్రభుత్వంలోనే జీతాలు, డి. ఏ, జిపిఎఫ్ పార్ట్ ఫైనల్,మెడికల్ బిల్లులు, పి ఎస్ ఏరియర్స్ రాక ఉపాధ్యాయలు ఇబ్బందులు పడుతున్నా కూడాప్రభుత్వాన్ని భజన చేయడం పాలభిషేకాలు చేయడం తప్ప ఎలాంటి ఉద్యమాన్ని నడపలేదన్నారు. టి పి యు ఎస్ సంఘం పులి సరోత్తం రెడ్డి ఉద్యమ కార్యాచరణ, ఆర్ టి ఐ బిల్లుల చెల్లింపు మీద నిరంతర పోరాటం ఆర్టికల్స్ రాయడం ప్రభుత్వం మీద ఒత్తిడి వచ్చేలా చేయడం జరిగిందన్నారు. కాబట్టి విజ్ఞులైన ఉపాద్యాయులు అలోచించి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సహ ఇంచార్జీ వెన్నం శేఖర్,బిజెపి రాష్ట్ర జిల్లా,మండల నాయకులు కుకుడపు రామకృష్ణ, కనిగిరి గోవర్ధన్, ధరణిపతి రమణ రావు,బొడ్డు మహేశ్,గొడుగు శ్రీనివాస్,కోడిదాల శ్రీను,లక్ష్మణ్,గడ్డి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అప్రజాస్వామికంగా అన్నెపర్తి శేఖర్ ని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించిన మాదిగ సామాజిక వర్గ నాయకులు



చండూర్ ఫిబ్రవరి 18 (సూర్య టుడే):
ఆర్థిక లావాదేవీల విషయంలో ఒక వ్యక్తిపై దాడిచేశారనే కారణంతో మాజీ కౌన్సిలర్ దళిత నాయకుడు అన్నెపర్తి శేఖర్ ని అప్రజాస్వామికంగా అర్ధరాత్రి అరెస్ట్ చేయడం అన్యాయమని మాదిగ సామాజిక వర్గ నాయకులు తీవ్రంగా ఖండించారు. మండలానికి చెందిన మాదిగ ముఖ్య నాయకుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ జెడ్ పి టి సి సభ్యులుగా, మున్సిపల్ కౌన్సిలర్ గా సేవలందించిన మాజీ ప్రజాప్రతినిధిని ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అర్ధరాత్రి భయభ్రాంతులకు గురిచేసేలా అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. రాజకీయ ఒత్తిళ్ళకు తలొగ్గి, చట్ట వ్యతిరేకంగా పోలీస్ అధికారులు వ్యవహరిస్తూ దళితులను గానీ, ఇతర పౌరులను గానీ అణచివేతకు గురిచేస్తే చూస్తూ ఊరుకోబోమని, అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ బద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. నిజంగా తప్పు చేసి ఉంటే విచారణ జరిపి, చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలే కానీ, రాజకీయ వ్యక్తిగత కక్షలతో తప్పుడు కేసులు బనాయిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, పార్టీలకతీతంగా దళిత సంఘాల ఐఖ్య వేదిక ద్వారా నిరసనలు వ్యక్తం చేస్తామన్నారు. ఈ సమావేశంలో మాదిగ సామాజిక వర్గ ముఖ్య నాయకులు కురుపాటి సుదర్శన్, ఇరిగి గురునాథం, ఇరిగి రామన్న, నలగంటి రమేష్, అన్నెపర్తి యాదగిరి, తీగల అశోక్, నారపాక అంజి, ఆకారపు యేసు, ఇరిగి దుర్గా ప్రసాద్, కురుపాటి శంకర్, ఇరిగి శంకర్, ఎల్వర్తి జగన్, ఇరిగి రామకృష్ణ, తరి సురేష్, ఇరిగి కుమార్, తలారి వెంకటేశ్వర్లు, దుబ్బ గణేష్, బుషిపాక నగేష్, అన్నెపర్తి శ్రీకాంత్ బాధిత కుటుంబ సభ్యులు మాజీ జెడ్ పి టి సి అన్నెపర్తి సంతోష, రామస్వామి, కృష్ణయ్య, అన్నెపర్తి యాదయ్య, మామిడి అంజయ్య, గోసుకొండ దశరథ, తలారి కిరణ్, తలారి శివ, సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ను కలిసిన తెలంగాణ ఉద్యమకారులు





చండూర్ ఫిబ్రవరి 18 (సూర్య టుడే): తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రైతు బంధు మాన్య కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఎర్రవల్లి వ్యవసాయక్షేత్రంలో ఆయన్ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన చండూరు మండలం బోడంగిపర్తి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు వరికుప్పల సురేష్, చండూర్ బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు పనస లింగస్వామి గౌడ్, వారి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బంగారం, చిట్టీల వ్యాపారము పేరుతో ప్రజలకు మోసం

## మోసం చేసిన నేరస్తుని అరెస్టు

### ప్రెస్ మీట్ లో సీఐ విజయ్ కుమార్ వెల్లడి



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ (ప్రతినిధి 18): షాద్ నగర్ పట్టణంలోని అంకిత్ జువెల్లరి షాప్ ఓనర్ అయిన అవుసుల నరేశ్ అనే వ్యక్తి లక్ష్మి నరసింహ గోల్డ్ సేవింగ్ స్కీమ్ మరియు చిట్టీల వ్యాపారము పేరుతో జనాలకు మాయ మాటలు చెప్పి తనకు తెలిసిన కొంత మంది వ్యక్తులకు బంగారము షాప్ చూయించి గోల్డ్ స్కీమ్ మరియు చిట్టీల వ్యాపారము పేరుతో వారి దగ్గరి నుండి దాదాపు ఒక కోటి రూపాయలు మోసం చేసినట్లు షాద్ నగర్ పిఎస్ నందు తేదీ: 02.09.2024 నాడు ఫిర్యాదు చేయగా ఇట్టి విషయం లో కేసు నమోదు చేయడం జరిగింది.కేసు దర్యాప్తు లో బాగంగా తేదీ 17.02.2025 నాడు ఇట్టి కేసును షాద్ నగర్ పోలీసు వారు టెక్నికల్ ఎవిడెన్స్ (సాంకేతిక సాక్షం) ఆధారంగా కేసును ఛేదించి నిందితుడు అయిన అవుసుల నరేశ్ ను అరెస్టు చేసి విచారించగా నిందితులు 2023 సం" లో పరిగి రోడ్ షాద్ నగర్ నందు అంకిత్ జ్వెల్లెరి పేరు తో బంగారము షాప్ ప్రారంభించారు. అదే సమయం లో జనాలకు నమ్మకం కల్గించి శ్రీ లక్ష్మి నరసింహ గోల్డ్ సవింగ్ స్కీమ్ పేరుతో గోల్డ్ స్కీమ్ నెలకు %=o%. 1000/- లాగా 20 నెలలు కట్టాలి ఇలా జనాలకు నమ్మకం కల్గించినాడు అదే నమ్మకం తో నేరస్థుడు చిట్టీల వ్యాపారము స్టార్ట్ చేసినారు మరియు ప్రజల దగ్గరి నుండి బంగారము వస్తువులు తయారు చేసి ఇస్తానని అడ్వాన్స్ డబ్బులు తీసుకున్నాడు. నేరస్థుడు ఎలాగైనా పైన తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వకూడదు అనే నెపంతో ఇక్కడి నుండి పారిపోయినాడు. నిందితుని వద్ద నుండి షాద్ నగర్ పోలీసులు కేసు కు సంబంధించిన గోల్డ్ స్కీమ్ బుక్స్ అండ్ సెల్ ఫోన్ నిందితుని వద్ద నుండి స్వాదీనపర్చుకొని నిందితుని అరెస్టు చేసి రిమాండ్ పంపించినట్లు ప్రెస్ మీట్ లో వివరించారు.శంషాబాద్ డీసీపీ రాజేశ్ , అడిషనల్ డిఎస్పి రామ్ కుమార్ మరియు షాద్ నగర్ ఏసిపి సిహెచ్ శ్రీ రంగస్వామి పర్యవేక్షణలో, పి. విజయ్ కుమార్, ఇన్ స్పెక్టర్, ఆధ్వర్యంలో కేసు విచారణాధికారి ఎస్ వెంకటేశ్వర్లు డి ఐ, క్రైమ్ డి ఎస్ ఐ శివ రెడ్డి మరియు క్రైమ్ టీం పి సి ఎస్ మోహన్, కర్ణాకర్, జాకీర్, రాజు మరియు రఫీ కేసు ను ఛేదించడం లో కీలక పాత్రపోషించినారు. అని తెలిపారు.

# ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి

### ఆర్ ఎల్ ఎస్ జ్యోతి రెడ్డి.




తుర్కయంజాల్, సూర్య టుడే న్యూస్ ఫిబ్రవరి 18

తుర్కయంజాల్ మైనార్టీ గురుకుల పాఠశాలలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు లాస్ట్ మేటర్ రివిజన్ బుక్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మైనార్టీ గురుకుల ఆర్ ఎల్ ఎస్ జ్యోతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో చదువు అనేది ప్రధానమైందని కాబట్టి విద్యార్థులలో కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో స్థిరపడాలని ఆమె అన్నారు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ విద్యార్థుల అభ్యున్నతికి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకొని కలలను సహకారం చేసుకోవాలన్నారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలతో పాటు గురుకుల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మోడల్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఈ మెటీరియల్ అందించడం జరుగుతుందని, విద్యార్థులు మెటీరియల్ సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించి చరిత్రను సృష్టించే వారిలాగా వివిధ రంగాలలో స్థిరపడి ఇప్పుడున్న విష సంస్కృతికి దూరంగా బుక్ కల్చర్ను అలవర్చుకొని మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే మదర్ తెరిసా లాంటి వారి ఆలోచనలను అలవర్చుకొని విద్యార్థి తన కాళ్ళ మీద నిలబడడానికి ఏకైక మార్గం జ్ఞానం కాబట్టి ఆ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే చదువు అవసరం అనే లక్ష్యంతో పిఆర్ఆర్ ఫౌండేషన్ 2021లో స్థాపించి 500 బుక్స్ తో ప్రారంభించి నేడు 3000 మందికి అందించడం జరుగుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన ప్రత్యక్షంగా పరోక్షంగా పిఆర్ఆర్ ఫౌండేషన్ కు ప్రోత్సాహం అందిస్తున్న ఫౌండేషన్ శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆర్ ఎల్ ఎస్ జ్యోతి రెడ్డి పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు ప్రిన్సిపల్ వజ్రమ్మ చేతుల మీదుగా విద్యార్థులకు మెటీరియల్ అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాన్వాస్, సబిత గురుకుల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# కేశంపేట్ మండలం లో జోరుగా ఉపాధి హామీ పనులు

## గ్రామాలలో పర్యవేక్షిస్తున్న హౌసింగ్ ఏఈ కరుణాకర్ రెడ్డి, ఎంపీడీఓ రవిచంద్ర కుమార్ రెడ్డి











షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 18) :ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కేశంపేట్ ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి , హౌసింగ్ ఏఈ కరుణాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం సంగేం గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులను ప్రారంభించారు . 30 మంది ఉపాధి హామీ కూలీలు పాల్గొని పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ కృష్ణయ్య ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవిచంద్ర కుమార్ రెడ్డి, ఏఈ కరుణాకర్ రెడ్డి పాల్గొని పర్యవేక్షించారు. అనంతరం సంగేం, వేముల్ నర్వ , ఇప్పాలపల్లి, పాపిరెడ్డి గూడ, దేవునిగుడి తండా, కొండారెడ్డి పల్లి గ్రామాలలోని గ్రామపంచాయతీ నర్సరీలను ప్రారంభించారు. పొమ్మలపల్లి గ్రామ పంచాయతీ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణము వెంటనే చేపట్టాలని ఆదేశిస్తూ ఇండ్ల నిర్మాణం కోసం అవగాహన , సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ ఈ కరుణాకర్ రెడ్డి ఎంపీడీఓ రవిచంద్ర కుమార్ రెడ్డి ఎంపీ ఓ మరియు ప్రత్యేక అధికారి క్రిష్టయ్య, పంచాయతీ కార్యదర్శి ధనుంజయ్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బట్టు పుష్పలత కుటుంబానికి న్యాయం చేయాలి

**-సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏ నరసింహ, ఐద్వా జిల్లా కార్యదర్శి సుమలత డిమాండ్**
**-పుష్పలతకు రావలసిన ఆస్తిని వెంటనే ఇవ్వాలి**
**-గ్రామపంచాయతీ ముందు సిపిఎం ధర్నా**



యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 18):. మండల పరిధిలో నల్లవెల్లి గ్రామానికి చెందిన బట్టు పుష్పలత న్యాయం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అల్లంపల్లి నరసింహ, ఐద్వా జిల్లా కార్యదర్శి సుమలత డిమాండ్ చేశారు. మంగళవారం నల్లవెల్లి గ్రామపంచాయతీ ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2014వ సంవత్సరంలో సుమలత, ఉపాధ్యాయుడు శ్రీరాములు వివాహం చేసుకున్నారు. అనువార్య కారణాలవల్ల అనుకోకుండా మంచాల మండలం రంగాపూర్ సమీపంలో లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి సంబంధించిన ఆస్తులు తన భార్య సుమలతకు చెందాలి. కానీ అత్త మామ, బావ, మరిది లు ఆస్తి ఇవ్వకుండా, తన ఇంట్లోకి రానీయకుండా ఇబ్బందుల గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. ఆ గ్రామంలోని పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడిన పట్టించుకోవడంలేదని వాపోయారు. ఇరుగుపొరుగు ప్రజలందరూ సుమలత భర్త ఆస్తి ఆమెకి చెందాలని డిమాండ్ చేస్తున్నారు. ఆమెకు ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. ఆమెకు న్యాయం జరిగే వరకు అన్ని రాజకీయ పార్టీలు అండగా ఉన్నాయని తెలియజేశారు. లేనియెడల గ్రామ ప్రజలందరిని చైతన్యం చేసి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఉడుతల జంగయ్య, ఆలంపల్లి జంగయ్య, చందు నాయక్, ఎస్ మౌనిక, శాఖ కార్యదర్శి ఎమ్మె ఆయిలయ్య, హైద్వ మండల కార్యదర్శి మస్కె అరుణ, పెరుమండ్ల ఉమా, పార్టీ నాయకులు సత్తయ్య, శ్రీశైలం, పుల్లయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉత్సవాలకు భారీ భద్రత ఏర్పాట్లు

## దర్గా పరిసర ప్రాంతాలను పరిశీలించిన సీఐ నవీన్ కుమార్.






చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 18 మండల పరిధిలోని పీకే మల్లేపల్లి గ్రామంలో ఈనెల 21 నుండి 23 వరకు హజరత్ అబ్బాస్ షరీఫ్ దర్గా ఉరుసు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్న సందర్భంగా దర్గా, మక్క మహేశ్వర స్వామి కళ్యాణానికి దర్శించుకోవడానికి నల్గొండ జిల్లానుండే కాకుండా పాలమూరు, రంగారెడ్డి, ఆంధ్ర తదితర ప్రాంతాల నుండి వచ్చే వారికి సకల సౌకర్యాలు కమిటీ నిర్వాహకులు సమకూర్చారు. ఈ నేపథ్యంలో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే రెండవ జాన్ పహాడ్ గా విలసిల్లుతున్న హజరత్ అబ్బాస్ షరీఫ్ దర్గా వద్ద జరిగే ఉర్సు, సమీపంలోనే మక్కా మహేశ్వర స్వామి కళ్యాణం ఉత్సవాలు సజావుగా సాగేందుకు శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బీణమోని యాదయ్య. మర్రిగూడ సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి లు దర్గా పరిసర ప్రాంతాలను పరిశీలించారు.

మూడు రోజులు జరిగే ఉత్సవాలలో భాగంగా జిల్లాలోని ప్రముఖులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, వివిధ పార్టీల రాజకీయ నేతలు హాజరుకానున్న నేపథ్యంలో దర్గా సమీపంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత ఏర్పాట్లు కోసం దర్గా కమిటీ నిర్వాహకులతో వివరాలు సేకరించారు.అదే రోజు దర్గాకు సమీపంలోనున్న శ్రీ మక్కా మహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమం కూడా జరగనున్నట్లు దర్గా కమిటీ నిర్వాహకులు పోలీసులకు పలు ఉత్సవ విషయాల పట్ల సమాచారం అందించారు. దర్గా వద్ద అన్నదాన కార్యక్రమాన్ని అందిస్తున్న సందర్భంగా త్రాగునీటి విషయంపై కూడ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెవిన్యూ తో పాటు సంబంధిత శాఖల సమన్వయంతో తగిన బందో బస్తు ఏర్పాటు చేసి ఉత్సవాలు సవ్యంగా జరిగే టట్లు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఉత్సవాలలో భాగంగా దర్గా వాణిజ్య సముదాయాలకు విద్యుత్ దీపాలంకరణలో ఎక్కడ కూడా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా నిరంత పర్యవేక్షణ ఉంటుందన్నారు.

దర్గా సందర్శనకు వీఐపీలు వస్తారని ప్రతి ఒక్కరూ ప్రోటో కాల్ నిబం ధనలు తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, దర్గా కమిటీ ముత్తవల్లి, మహమ్మద్ చాంద్ పాషా, కమిటీ సభ్యులు యూసఫ్ పాషా, తదితరులు ఉన్నారు.

సూర్య
తెలుగు దిన పత్రిక
బుధవారం 19 ఫిబ్రవరి 2025

# పదవ తరగతి విద్యార్థులకు పిఆర్ఆర్ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

## పిఆర్ఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం పల్లా దేవేందర్ రెడ్డి.



దేవరకొండ, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 18 విద్య పట్ల పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకొండ మండలం పడమటపల్లి ఉన్నత పాఠశాలలో పదోవ తరగతి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించబడిన లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ఆదర్శ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి నిపుణుల చేత పదవ తరగతి పరీక్షల కోసం ప్రత్యేకంగా రూపొందింపజేసి ఉచితంగా పంపిణీ చేయడం చాలా సంతోషదాయకమన్నారు.
ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పన కోసం ప్రజా ప్రతినిధులు పూర్వ విద్యార్థుల ద్వారా ప్రయత్నం చేస్తున్నాం అని అన్నారు. పడమట పల్లి లో పదవ తరగతి ప్రారంభము అయి 50 సంవత్సరాలు పూర్తి అవుతుందని అంత గొప్ప చరిత్ర కలిగి న పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పేరు ప్రఖ్యాతలు నిలబెట్టాలని కోరారు.పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చలం పాండురంగరావు మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువులో రాణించాలని లక్ష్యంతో విద ్యార్థుల పుస్తకాలు గత నాలుగు సంవత్సరాలు నుండి పంపిణీ చేస్తున్నానని అన్నారు. అనంతరం ఆ పాఠశాలలో చదువుతున్న 53 మంది విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను అందించారు. ఈ కార్యక్ర ్మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సపావత్ చీన్యా నాయక్ ,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలవ ఀల్ల ఆంజనేయులు
,మాజీ సర్పంచ్ కిన్నెర యాద య్య, పాఠశాల పూర్వ విద్యార్థులు కాటం కైలాసం కాటం గోవర్ధన్,ఉడుత జంగయ్య ఉపాధ్యాయులు ముడిఅంజయ్య,కర్నాటి వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## యువక్రాంతి ట్రైనింగ్ క్యాంపుకు ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను

### ఘన స్వాగతం పలికిన నియోజకవర్గ అధ్యక్షుడు వెదిరె సికిందర్ రెడ్డి.




ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 18
మహేశ్వరం నియోజకవర్గం రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో యువక్రాంతి బునియది ట్రైనింగ్ క్యాంపు మంగళవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా వచ్చేసిన యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భానును కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరె సికిందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా హాజరయ్యారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం కమాన్(ఆర్చ్) ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి




షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 18): షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూఖ్ నగర్ మండలం రాయికల్ గ్రామంలో దూసుకల్ గ్రామానికి చెందిన నక్కల స్వరూప సత్యనారాయణ గౌడ్ తన కుమారుడు కీ,,శే,, డా,, నక్కల విక్రమా దిత్య గౌడ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన దేవాలయం కమాన్ ను ప్రారంభించారు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి.. అంతకుముందు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి శ్యామ్ సుంధర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శివ శంకర గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అగ్గనూర్ బస్వ%శీ%,చెంది తిరుపతి రెడ్డి,బాలరాజు గౌడ్,గ్రామస్తులు వెంకట్ రెడ్డి, బక్కన యాదవ్, ఆశన్న గౌడ్, రాములు గౌడ్,రాయికల్ శ్రీనివాస్,మోహన్ రెడ్డి, ఖదీర్, శేఖర్, కృష్ణ, చంటి, శ్రీనివాస్ గౌడ్,,సుభాష్ గౌడ్, రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

## నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి గారిని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ ఎంపీపీ రేఖా శ్రీధర్ రెడ్డి గారు...



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ టుడే ఫిబ్రవరి 18
నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారిని కలెక్టర్ కార్యలయంలో కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి గారు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండలంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అందజేసిన స్టడి మెటీరియల్స్ చూపించారు. విద్యార్థుల కోసం రేఖా శ్రీధర్ రెడ్డి గారు చేస్తున్న కార్యక్రమాల గురించి తెలుసుకొని కలెక్టర్ గారు ప్రశంసించారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ గారితో చర్చించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి ఉన్నారు.

## నేడు చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 18ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ప్రతి ఏట ఫిబ్రవరి 19న జరుపుకుంటారు. 2025లో శివాజీ మహారాజ్ 395వ పుట్టినరోజును జరుపుకుం టారు. శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాల కు, విగ్రహాలకు పూలవ ాలలు వేసి,డోలు వాయిస్తూ, ఆటపా టలు నిర్వహిస్తారు.శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శోభాయాత్రలు నిర్వహిస్తారు.శి వాజీ మహారాజ్ జన్మించిన స్థలంలో వేడుకలు,నాటక ప్రదర్శనలు భారీగా నిర్వహిస్తారు. శివాజీ మహారాజ్ మరాఠా సామ్రా జ్యాన్ని స్థాపించారు. ఆయన పరాక్రమం, ధైర్యం భారతదేశం అంతటా ప్రజలకు స్ఫూర్తినిస్తాం ఖ.హిందూమతాన్ని కాపాడిన ఘనత శివాజీ మహారాజుకే దక్కుతుంది.ముఖ్యంగా మహారాష్ట్రలో శివాజీ మహారాజ్ జయంతిని పెద్ద పండుగలా జరుపుకుంటారు. శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా
కొంతమంది సంఘ పెద్దలు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని, తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజు శివాజీ ఒక్కరేనని తెలియజేశారు. ఈ నేపథ్యంలో చింతపల్లి మండలంలో చింతపల్లి వింజమూరు పలు గ్రామాలలో శివాజీ జయంతి వేడుకలలో భాగంగా శోభాయాత్రలు జరగనున్నాయి.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత కేసు నమోదు.



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ టుడే ఫిబ్రవరి 18
తేదీ 18.02.2025 ఈరోజు ఉదయం 5గంటలకు నమ్మదగిన సమాచారం ఏమనగా చెన్నారం గ్రామం కొండమల్లేపల్లి మండ లం వద్ద నుండి ఇలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకలోడుతో ట్రాక్టర్లు వస్తున్నా యన్న సమాచారం మేరకు సిబ్బందితో యుక్తముగా అక్కడికి వెళ్లి రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని విచారించగా డ్రైవర్ల పేర్లు ముంతా నగేష్ మరియు ఆగులో తిరుపతయ్య అని తెలిపి ముదిగొండ వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇస్తూ తరలిస్తున్నారని పట్టుబడి చేసి అట్టి రెండు ట్రాక్టర్లతో తోయుక్తముగా పోలీస్ స్టేషన్ తీసుకొని వచ్చి కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నది మరియు ఎలాంటి అనుమతి లేకుండా ఎవ్వరూ అయిన అక్రమంగా ఇసుక రవాణా చేసినచో వారిపైన చట్టపైన చర్యలు తీసుకొనబడును అని హెచ్చరించినైనది ఎం రామ్మూర్తి, ఎస్సై కొండమల్లేపల్లి

## సాటి మనిషికి సహాయం చనిపోయిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక అందజేత



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ ఫిబ్రవరి 18 పెండ్లిపాకల గ్రామానికి చెందిన కోనేరు ఆంజనేయులు అనారోగ్య కారణాల వలన మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న తన స్నేహితులందరూ కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించి తనతో పాటు చదువుకున్న స్నేహితులందరూ కలిసి ఇతను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లెపల్లి 2004 - 2005 10%ష్ట్ర% క్లాస్ స్నేహితులు అందరు కలిసి ఆర్థిక సహాయం %=ం%.46000/-రూపాయలు మరియు 50 కేజీల బియ్యం వారి కుటుంబానికి అందచేయడం అందచేయడం జరిగింది. స్నేహమంటే ఇదేరా అని మరోసారి రోజు చూపిన స్నేహితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్నేహితులు సునమోని యాదయ్య,అనిమల్ల సురేష్,అందుగుల ఏడుకొండలు,బొడ్డుపల్లి శేఖర్, రామవత్ లచ్చిరం,బొంత కొండల్,మరేపల్లి మల్లేష్,కొర్ర రాజు,వాస్కుల శ్రీరాములు,వాస్కుల యాదయ్య,కుంచం వేణు,ఎలిమినేటి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేరమా యాడి పూజా కార్యక్రమం



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ టుడే ఫిబ్రవరి 18 మండల కేంద్రంలోని మల్లెల గట్టుపై ఉన్న బంజారా భవన్ దగ్గర ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడు లాలూ నాయక్ మండల ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్ ఆధ్వర్యంలో దండి మేరమ్మ యాడి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు, 26 గ్రామపంచాయతీల బంజారా పెద్దలు,నాయకులు తదితరులు పాల్గొని ఈ పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భారత్‌లోకి టెస్లా ఆగమన సంకేతాలు

### రిక్రూట్‌మెంట్ ప్రారంభిస్తున్నట్లు వెల్లడి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి18: భారత ఈవీ మార్కెట్‌లో ప్రవేశించాలని ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న టెస్లా సంస్థ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో సిబ్బంది నియామకాలను ప్రారంభించింది. ఢిల్లీ, ముంబై నగరాల్లో వివిధ పోస్టుల్లో ఉద్యోగాల భర్తీ చేస్తున్నట్లు లింక్డ్ఇన్ వేదికగా ప్రకటించింది. దీంతో టెస్లా రాక ఖాయమైంది. ఇటీవలే ప్రధాని మోడీ, ఎలన్ మస్క్ మధ్య చర్చలు సాగాయి. తరవాత ఈ ప్రకటన వెలువడింది. టెస్లా ప్రకటన ప్రకారం, సర్వీస్ టెక్నీషియన్, సలహాదారు పోస్టులు వంటి వాటికి ఢిల్లీ, ముంబై నగరాల్లో నియామకాలు చేపడుతోంది. మగిలిన పోస్టులకు నియామకాలు ముంబైలో చేపడుతోంది. ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా టెస్లా అధినేత మోదీతో సమావేశమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టెస్లా భారత్‌లో నియామకాలు ప్రారంభించడం ఆసక్తికరంగా మారింది. టెస్లా సంస్థ కొన్నేళ్లుగా భారత విపణిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తోంది. అయితే, భారత్ విధించే దిగుమతి సుంకాలు తమకు అడ్డంకిగా మారాయని టెస్లా గతంలోనే పేర్కొంది. 40 వేల డాలర్లకు పైబడిన ఖరీదైన కార్లపై భారత్ ఇప్పటివరకూ 110 శాతం బేసిక్ కస్టమ్స్ డ్యూటీని విధించింది. ఇటీవల దీన్ని 70 శాతానికి తగ్గించింది.
భారత ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ చైనాతో పోలిస్తే చిన్నదే అయినా టెస్లాకు ప్రస్తుత పరిస్థితుల్లో కీలకంగా మారింది. భారత్‌లో గతేడాది లక్ష యూనిట్ల విద్యుత్ కార్లు విక్రయం కాగా చైనాలో ఈ సంఖ్య ఏకంగా 11 మిలియన్లు. అయితే, దశాబ్దం తరువాత తొలిసారిగా టెస్లా కార్ల అమ్మకాలు తగ్గాయి. దీనికి చెక్ పెట్టేందుకు భారత మార్కెట్‌లో ఎంట్రీకి టెస్లా ప్రయత్నిస్తోందని సమాచారం. ఇటీవల డోనాల్ట్ ట్రంప్‌తో సమావేశం అనంతరం ప్రధాని మోదీ అమెరికాతో వాణిజ్యలోటుపై దృష్టి పెట్టేందుకు అంగీకరించారు. రక్షణ రంగ కొనుగోళ్ల పెంపు, ఎఫ్-35 యుద్ధ విమానాల డీల్ వంటివి తెరపైకి వచ్చాయి.
ఇక ట్రంప్ కేబినెట్‌లో కీలకంగా మారిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. అయితే, మస్క్ వ్యక్తిగత హోదాలో మోదీని కలిశారా లేక అమెరికా ప్రభుత్వం తరుపున సమావేశమయ్యారా అనేదానిపై ఇంకా స్పష్టత రాలేదు. మరోవైపు, ట్రంప్ ప్రభుత్వంలో మస్క్‌కు ప్రాధాన్యం పెరగడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ, ప్రభుత్వ అవసరాల మధ్య సరిహద్దు రేఖ చెరిగిపోతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇటీవలే ఇటలీ ప్రభుత్వ కమ్యూనికేషన్ కోసం స్పేస్‌ఎక్స్ సేవలు వినియోగించుకునేందుకు చర్చలు జరుగుతున్నట్టు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. డొనాల్డ్ ట్రంప్‌తో ఇటలీ ప్రధాని సమావేశం అనంతరం ఈ ప్రకటన వెలువడటం గమనార్హం.

# సంపాదకీయం

## నివురుగప్పిన అవినీతి నిప్పు !

మంత్రులు కమిషన్లు లేనిదే పనిచేయడం లేదన్న బిజెపి ఆరోపణలు..ఇప్పుడు కాంగ్రెస్ పనితీరుపై అనుమానాలను రేకెత్తిస్తోంది. ప్రతి పనికి 10 నుంచి 15 శాతం కమిషన్ ముట్టచెప్పుకోవాల్సిన దౌర్భాగ్యం ఏర్పడిందని అంటున్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపి ఈటెల రాజేందర్ తదితరులు తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఇది నిజమా అని ఆలోచించే సమయం ఆసన్నమయ్యింది. కెసిఆర్ ప్రభుత్వ అవినీతి గురించి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. అలాగే కాంగ్రెస్ అధిష్టానం కూడా నిధుల కోసం తెలంగాణపై ఆధారపడుతోందన్న విమర్శల్లో నిజం లేకపోలేదు. ఈ క్రమంలో కాంగ్రెస్ పెద్దలను సంతృప్తి పరిచేందుకు ఇక్కడ కమిషన్ల కక్కుర్తి మొదలయ్యిందన్న ఆరోపణలు నిజంగానే బాధ కలిగించేవిగా ఉన్నాయి. ఓ రకంగా విపక్ష బిఆర్ఎస్‌కు ఇది అందివచ్చిన అస్త్రం. ఏమాత్రం సమాచారం దొరికినా పట్టుకుని ఏకిపారేసేందుకు వారు సిద్దంగా ఉన్నారు. ఇకపోతే బిల్లులు మంజూరుకు ఓ మంత్రి భార్య నేరుగా కమిషన్లు డిమాండ్ చేస్తోందని కూడా అక్కడా ఇక్కడా గ్రామాల్లో కూడా జనం చర్చించు కుంటున్నారు. బిఆర్ఎస్ అవినీతిపై పోరాడుతున్న కాంగ్రెస్ తానే ఈ బురదలో కూరుకుంటే ఇక చేసేదేమీ లేదు. అలాగే కేంద్రానికి కప్పం కట్టేందుకు అవినీతి కూపంలో దిగితే ప్రజలు గమనిస్తూనే ఉంటారు. బిఆర్ఎస్ ఇలా చేసే మూల్యం చెల్లించుకుంది. ఇప్పుడు బిఆర్ఎస్‌ను అవినీతి పార్టీగా ముద్రవేసి పాలన చేస్తున్న కాంగ్రెస్ కూడా మూల్యం చెల్లించుకోక తప్పదు. తప్పులెన్నువారు తమ తప్పులెరుగరయా ..అని సామెత ఉంది. చేసిన తప్పులన్నీ చేసి..ఇప్పుడు కాంగ్రెస్ మీదపడి ఏడుస్తున్నారని ఇంతకాలం బిఆర్ఎస్‌ను విమర్శించి, మనం కూడా అదే ఊబిలో దిగితే కాంగ్రెస్ పార్టీని కూడా ప్రజలు నమ్మరు. ఇంతకాలం బిఆర్ఎస్ పదేళ్ల పాపాల గురించి మాట్లాడారు. ఇప్పుడిక కాంగ్రెస్ అవినీతి గురించి చర్చ మొదలయితే ఆ పార్టీని కాపాడడం కష్టమే. ఎందుకంటే మంత్రులపై సిఎం రేవంత్‌కు పట్టు లేదన్న విమర్శలు వస్తున్నాయి. నిప్పులేనిదే పొగరాదు. బిజెపి చేసిన ఆరోపణలను రేపు బిఆర్ఎస్ చేస్తుంది. అలాగని కాంగ్రెస్ మడిగట్టుకుని కూర్చున్న పార్టీ కాదు. అవినీతిలో ఆరితేరిన చేయి దానిది. ఇంతకాలం తమ పాలనలో అవినీతి వ్యవహారాల గురించి సమాధానం చెప్పడం లేదని ప్రజలు బిఆర్ఎస్‌ను నిందిస్తున్నారు. వారి పాలనలో మల్లన్నసాగర్ రైతులు తిరగబడితే ఎందుకు కేసులు పెట్టారో చెప్పాలని, ఖమ్మం జిల్లాలో రైతులపై ఎందుకు కాల్పులు జరిపారో..ఎందుకు బేడీలు వేశారో చెప్పారని అడుగుతూ వచ్చారు. కాళేశ్వరం అవినీతిపైనా మాట్లాడారు. వికారాబాద్ జిల్లాలో రైతులను రెచ్చగొట్టిన ఘటనకు సమాధానం చెప్పాలని అన్నారు నిజానికి ఫార్మా కంపెనీల సృష్ట ప్రదాత కెటిఆర్. దానిని ఎవరూ కాదనలేరు. రైతుల భూములను అడ్డంగా లాక్కుని వ్యాపారం చేయడం ఎవరు చేసినా నిలదీయాల్సిందే. కానీ బిఆర్ఎస్ కాదు. అది ప్రజలకు వదిలేయాలి. అవినీతి నేతలు నీతులు వల్లించడం సరికాదు. ఎందుకంటే బిఆర్ఎస్ గురించి చెప్పుకుంటూ పోతే కోకొల్లలుగా అవినీతి కథలు ఉన్నాయి. కానీ ఎదురుదాడి చేయడం, గగ్గోలు పెట్టడం ద్వారా ఎంతోకాలం నమ్మించలేరు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి జరిగిందని అంటున్నారు. నిజంగానే అవినీతి జరిగితే బయటకు లాగాల్సిందే. రేవంత్ అయినా, రాహుల్ అయినా అవినీతి వ్యయహారంతాలపై చర్చ చేయాల్సిందే. కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదస్ మున్సీ కూడా వాటాల కోసం డిమాండ్ చేశారన్న ఆరోపణలు వచ్చాయి. ఇప్పటి వరకు ఇవన్నీ ఆరోపణలే కావచ్చు. కానీ నిజం బయటపడితే భగ్గున మండుతుంది. అవినీతిపై చర్చలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నేతలు ఎవరున్నా వదిలిపెట్టకుండా రచ్చబండ ఏర్పాటు చేస్తే మంచిది. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడం, ఆ తర్వాత పార్టీలోని కొందరు కీలక నేతలు కారు దిగి కాంగ్రెస్‌లో చేరడం వంటి పరిణామాలతో సహజంగానే బిఆర్ఎస్ పార్టీలో కొంత నీరసం ఆవహించింది. ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెల్చుకోక పోవడం కూడా గులాబీ పార్టీకి రాజకీయంగా భారీ దెబ్బ పడింది. మరోవైపు లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవిత అరెస్టు కావడం కూడా ఆ పార్టీని దెబ్బతీసింది. ప్రతిపక్ష నేతగా చురుకుగా ఉండాల్సిన కెసిఆర్ ఇంటికే పరిమితం కావడం చూస్తున్నాం. అధికారం లేకుంటే అసెంబ్లీలో అడుగు పెట్టమన్న రీతిలో కెసిఆర్, జగన్ తీరు ఉంది. ఈ క్రమంలో తమపై అవినీతి కేసుల దాడి పెరగడంతో ఆత్మరక్షణ కోసం బిఆర్ఎస్ విన్యాసాలు చేస్తోంది. ఎదురుదాడిని ఎంచుకుంది. ఇప్పుడు కాంగ్రెస్‌పై వస్తున్న ఆరోపణల్లో నిజం ఉన్నా లేకున్నా రచ్చ చేసేందుకు బిజెపికి తోడు బిఆర్ఎస్ కూడా ముందుకు రావడం ఖాయం. ఇప్పటికే కాంగ్రెస్ పాలనా వైఫల్యాల ఆధారంగా కెటిఆర్ గత కొద్ది రోజులుగా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావులు ఇద్దరూ అధికార కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. అంశాలవారీగా కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేల చేరిక విషయంలో న్యాయస్థానంలో సవాల్ విసిరారు. బిసి కులగణన,రైతుల రుణ మాఫీ, హైడ్రా కూల్చివేతలు, మూసీ ప్రక్షాళన వంటి అంశాలపై గగ్గోలు చేస్తున్నారు. ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో విదేశీ కంపెనీకి అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రూ.55 కోట్లు నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చారని, ఈ కేసులో ఏసీబీ విచారణ చేస్తోంది. ఇలా తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కిన సమయంలో కాంగ్రెస్ అవినీతి వ్యవహారం అంటూ బిజెపి నేతలు విమర్శలు చేయడం సంచలనానికి దారి తీసింది. బిజెపితో బిఆర్ఎస్‌కు లోపాయకారి ఒప్పందం ఉందని ఆరోపించినంత మాత్రాన ఆరోపణల తీవ్రతను తగ్గించలేం. ఈ క్రమంలో తెలంగాణలో తమపై వస్తున్న ఆరోపణల దృష్ట్యా మంత్రులు జాగ్రత్తగా ఉండాలి.

# అమెరికా ఫస్ట్ విధానంతో ..పట్టు బిగించే యత్నం

## ప్రపంచం మీద పెద్దన్న పెత్తనం కోసం ట్రంప్ వెంపర్లాట

వాషింగ్టన్,ఫిబ్రవరి18 :రెండోసారి ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక ప్రపంచం మీద అమెరికా ఆధిపత్యం సాధించాలన్న పట్టుదల కనిపిస్తోంది. అక్రమ వలసదారులను నిర్దాక్షిణ్యంగా ఏరిపారేయ డం, సుంకాలు పెంచడం, వివిధ దేశాల్లో జోక్యం చేసుకోవడం వంటివన్నీ ఆయన దూకుడు వ్యవహారాన్ని కనబరుస్తున్నారు. వీసా నిబంధనలు కఠినంగా అమలు చేయాలని చూస్తున్నాడు. తమగడ్డపై పిల్లను కంటే అమెరికా పౌరసత్వం రాకుండా ఆదేశాలు ఇచ్చారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాలుగా నిర్ణయాలు తీసుకుం టున్నాడు. మాటల్లో, చేతల్లో తన లక్ష్యం ఆధిపత్యం అన్నది స్పష్టంగా కనిపిస్తున్నది. ఎక్కడా కూడా అయన రాజీ ధోరణి వ్యక్తం చేయడం లేదు. సుంకాల తగ్గింపు కుదరదని మోడీకి మొహం మీదే చెప్పేశాడు. తన దేశ హితమే ముందు అన్న విధంగా అమెరికా ఫస్ట్ సిద్దాంతాన్ని ప్రకటించుకు న్నాడు. అమెరికా ఆర్థిక వ్యవస్థను మరింతగా బలోపేతం చేసేందుకు వాణిజ్యం మీద దృష్టి సారించినట్లుగా కనిపిస్తున్నది. ప్రధానంగా సుంకాల మీద దృష్టి కేంద్రీకరించాడు. ఒకవైపు ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆపాలని కోరుతూనే, గాజాపై కబ్జాకు ఉపక్రమించే పరిస్థితి చూస్తున్నాం. దశాబ్దాలు గా భారతదేశంలో ఇతర దేశాల జోక్యం అంగీకరించని ఇండియాకు చైనాతో ఉన్న వివాదం పరిష్కరిస్తామని కూడా పేర్కొన్నాడు. గతంలో ఒబామా కాలంలో ఇదే విషయం ప్రస్తావనకు వస్తే, అప్పటి పీఎం మన్మోహన్ సింగ్ సున్నితంగా తిరస్కరించారు. ఏ దేశంతోనైనా నేరుగా చర్చించి తన సమస్యను తాను పరిష్కరించుకునే సత్తా ఇండియాకు ఉందని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'గాజా' మీద ఇజ్రాయెల్ యుద్దాన్ని అక్కడి ప్రధాని నెతన్యాహును ఒప్పించి ఆపించానని చెప్పాడు. షరతుల ప్రకారం హమాస్ వద్ద, అటు ఇజ్రాయెల్ వద్ద ఉన్న ఇరుపక్షాల ఖైదీలను విడతలవారీగా విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గాజా మీద యాజమాన్య హక్కు తనకు ఉంటుందని అక్కడ సముద్రపు ఒడ్డున రిసార్టులు, ఇతర ఏర్పాట్లు చేస్తామని, అందుకు గాజాను ఖాళీ చేయాలని ట్రంప్ తెలిపాడు. ట్రంప్ ప్రకటన నెతన్యాహుకు ఆమోదమే. ఎందుకంటే గాజా నుంచి జనాన్ని ఖాళీ చేయించడమే ఆయన లక్ష్యం. ఇక్కడ వీరిద్దరి ఉద్దేశం ఒక్కటే అని తేలిపోయింది. క్రమంలో హమాస్ తమ వద్ద ఉన్న, అఖరి ఆయుధమైన ఖైదీల విడుదల విషయంలో కొంత ఆలస్యం చేయడమేకాక యుద్ధం, దాడులు మళ్ళీ గాజా ఖాళీ చేయించే విషయంలో నెతన్యాహు, ట్రంప్ కలిసి దాడి చేసే అవకాశం ఉందని అప్రమత్తం అవుతున్నట్టు కనిపిస్తోంది. మరోవైపు తాము గాజా విడిచి ఎటు పోతామని బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఫిబ్రవరి 15న హమాస్ నిర్బంధంలో ఉన్న ఇజ్రాయెల్ ఖైదీలను విడుదల చేయాలని ట్రంప్ వార్నింగ్ జారీ చేశాడు. దీంతో మళ్ళీ గాజా మీద దాడి తప్పదా అనే పరిస్థితి నెలకొన్నది.కొన్నిచోట్ల దాడులు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే గాజాలో పాలస్తీనీయులు వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. 92 శాతం గృహాలు, 70 శాతం



పెద్ద భవనాలు, ఆసుపత్రులు నేలమట్టం అయ్యాయి. నిరాశ్రయులు ఉండడానికి షెల్టర్ లేదు. గాజా పునర్‌నిర్మాణానికి పదిహేను ఏండ్లకు పైగా పడు తుంది. అయితే, యుద్ధం, బాంబుల వల్ల భూమి పనికి రాకుండా అయ్యిందని అంటున్నారు. ఈ నేపథ్యంలో గాజాను కబ్జా చేసే పనిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉన్నాడు. అయితే, తాజాగా ట్రంప్ మాటలను చైనా ఖండిస్తూ ముమ్మాటికీ గాజా పాలస్తీనా ప్రజలదే అని పేర్కొంది. ట్రంప్ ఆలోచన ప్రపంచ దేశాలలోని మెజారిటీ ప్రజలు విమరి ్శస్తున్నారు. మొత్తానికి ట్రంప్ వ్యవహారం ప్రపం చంపైన ఆధిపత్యం సాధించే దిశగా కొనసా గుతోంది. వాణిజ్యంలోనూ అమెరికా నవంబర్ వన్?గా రాణించాలని తహతహలాడుతున్నట్టు స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ నేపథ్యంలో బ్రిక్స్ దేశాలు ఏం చేస్తాయో వేచిచూడాలి.

# బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్ ఓ ఉగ్రవాది

## దేశానికి తిరిగి వస్తా..ప్రతీకారం తీర్చుకుంటా- కార్యకర్తలకు మాజీ ప్రధాని హసీనా ఓదార్పు

ఢాకా,ఫిబ్రవరి18 బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ ఓ ఉగ్రవాది అంటూ ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఘాటు విమర్శలు చేశారు. అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన ఓ బహిరంగ కార్యక్రమంలో.. హసీనా జూమ్‌కాల్ ద్వారా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె కార్యకర్తలను ఉద్దేశిస్తూ మాట్లాడారు. తాను బంగ్లాకు తిరిగి వస్తానని, పార్టీ కార్యకర్తల మరణాలకు ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేశారు. 'అవామీ లీగ్ పార్టీ నాయకులు ఓపికగా.. ఐక్యంగా ఉండాలి. నేను నా దేశానికి తిరిగి వస్తా. పార్టీ కార్యకర్తల మృతికి ప్రతీకా రం తీర్చుకుంటా. గతంలో మాదిరిగానే అందరికీ న్యాయం చేస్తా. జులై- ఆగస్టుల్లో జరిగిన నిరసనల్లో మరణించినవారు పోలీసుల కాల్పుల కారణంగా చనిపోలేదు. ఇప్పుడు పోస్టుమార్టం నిర్వహిస్తే నిజాలు రుజువు అవుతాయి. విద్యార్థులు చేసిన ఆందోళనలకు అనేకమంది పోలీసులు, అవామీ లీగ్ కార్యకర్తలు, విద్యావంతులు, కళాకారులు హత్యకు గురయ్యారు. అయినా యూనస్ వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు. దేశాన్ని నడపడంలో తనకు ఎలాంటి అనుభవం లేదని గతంలోనే ఆయన అంగీకరించారు. అన్ని విచారణ కమిటీలను రద్దు చేసి దేశాన్ని నాశనం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయా లపై, అధికారులపై దాడులు చేయడం యూనస్ అసమర్థతకు నిదర్శనం. ప్రణాళికతోనే నా తండ్రి నివాసాన్ని నాశనం చేశారు. మధ్యంతర ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలు గడుస్తున్నా.. అల్లర్లు ఆగలేదు. దేశ ఆర్థికవ్యవస్థ సంక్షోభంలో ఉంది. శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి, ప్రజల భద్రత ప్రమాదంలో ఉంది. ఈ ఉగ్రవాద ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి' అని ఆమె పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆందోళనల్లో మృతిచె ందిన పలువురు పోలీసుల కుటుంబాలతో హసీనా మాట్లాడారు. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గతేడాది ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హసీనా.. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో హసీనాతోపాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు, సలహాదారులు, సైనికాధికారులపై నేరారోపణలు నమోదయ్యాయి. ఈక్రమంలో ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇప్పటికే ఆమెకు అరెస్టు వారెంట్ జారీ చేసింది. మరోవైపు.. యూనస్ సర్కారు ఆపరేషన్ డెవిల్ హంట్‌ను ప్రారంభించింది.




దేశాన్ని అస్థిరపరిచే కుట్రదారులను, చట్ట ఉల్లంఘ నలకు పాల్పడేవారే లక్ష్యంగా ఈ ఆపరేషన్ చేస్తున్నట్లు బంగ్లా హోం మంత్రి తెలిపారు. ఇక, హసీనా ప్రభు త్వంలో పనిచేసిన 41 మంది పోలీసు అధికారులను సోమ వారం బంగ్లా ప్రభుత్వం అరెస్టు చేసింది. విద్యా ర్థుల ఆందోళన సమయంలో వారిని అణచివేశారంటూ 1059 మంది పోలీసు అధికారులను, సిబ్బందిని ఉద్యోగాల నుంచి తొలగించింది.

# హెల్త్‌కేర్ సాఫ్ట్‌వేర్‌ను దొంగించిన ఇన్ఫోసిస్

## కాగ్నిజెంట్ విమర్శలతో రచ్చకెక్కిన విభేదాలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి18

ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థలైన కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్‌ల మధ్య పోరు కొనసాగుతోంది. యూఎస్‌లో ఓ దావాపై ఈ ఇరు సంస్థలు గత కొంతకాలంగా పోరాడుతున్నాయి. ఈనేపథ్యంలో ఇన్ఫోసిస్‌పై కాగ్నిజెంట్ పెద్దఎత్తున ఆరోపణలు చేసినట్లు తెలుస్తోంది. తమ హెల్త్ కేర్ సాఫ్ట్‌వేర్ ట్రైజెట్టో నుంచి వాణిజ్య రహస్యాలని ఇన్ఫీ దొంగిలిం చిందని విమర్శించింది. ఈవిషయాన్ని ఉటం కిస్తూ ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. నాన్ డిస్‌క్లోజర్ అండ్ యాక్సెస్ అగ్రిమెంట్ ద్వారా ట్రైజెట్టో వాణిజ్య రహస్యాలను దుర్వినియోగం చేస్తూ ఇన్ఫోసిస్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిం దంటూ కాగ్నిజెంట్ ఆరోపించింది. అంతేకాదు ఈవిషయంపై ఆడిట్ చేసేందుకు ఆ కంపెనీ నిరాకరించిందని కాగ్నిజెంట్ తెలిపింది. హెల్త్‌కేర్ సాఫ్ట్‌వేర్ ట్రైజెట్టో నుంచి వాణిజ్య రహస్యాలను ఇన్ఫోసిస్ దొంగిలించిందని ఆరోపించిన కాగ్నిజెంట్ 2024 ఆగస్టులో అమెరికా కోర్టులో దావా వేసింది. ఈ ఆరోపణల్ని ఇన్ఫోసిస్ తిరస్కరించింది. కాగ్నిజెంట్ హెల్త్‌కేర్ సొల్యూషన్స్ బహిరంగంగా ఉన్నాయని తెలిపింది. అంతేకాదు.. ప్రస్తుతం కాగ్నిజెంట్‌లో ఉన్న రవికుమార్.. తమవద్ద పనిచేసిన సమయంలో హెల్త్‌కేర్ సాఫ్ట్‌వేర్ విడుదల చేయడాన్ని ఆలస్యం చేశారని ఇన్ఫోసిస్ ప్రత్యారోపణలు చేసింది. కాగ్నిజెంట్‌లో ఉద్యోగం కోసం ఆయన




చర్చలు జరిపారని పేర్కొంది. ఇన్ఫోసిస్ అధ్యక్షుడిగా వ్యవహరించిన రవికుమార్ 2022 అక్టోబర్‌లో ఆ సంస్థను విడిచిపెట్టారు. ఆ మరుసటి ఏడాది జనవరిలోనే కాగ్నిజెంట్‌లో సీఈఓగా చేరారు. ఈ రెండు ఐటీ కంపెనీలు ఆరోగ్య సంరక్షణ సేవల రంగంలో పోటీపడుతున్నాయి. ఇన్ఫోసిస్ ఆదాయంలో దాదాపు 7.5 శాతం లైఫ్ సైన్సెస్ విభాగం నుంచి పొందుతోంది.

సూర్య
తెలుగు దిన పత్రిక
బుధవారం 19
ఫిబ్రవరి 2025




# ఈ సారి 2 విడతల్లో డీఏ..?

రెట్టింపు కానున్న పెన్షన్లు, జీతాలు..!




కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నిరీక్షణకు ముగింపు పలుకుతూ ఎనిమిదో వేతన సంఘం చేసిన కేంద్ర ప్రభుత్వం.. మరో తీపి కబురు అందించింది. 8వ వేతన సంఘం ప్రకారం.. ఉద్యోగులకు బకాయిపడిన 18 నెలల డియర్‌నెస్ అలవెన్స్, డీఆర్ బకాయిలు రెండు విడతల్లో విడుదల చేస్తున్నట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు ఇలా..

గత సంవత్సరం జనవరిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నిరీక్షణకు ముగింపు పలుకుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎనిమిదో వేతన సంఘం ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ వేతన సంఘం గురించి ప్రభుత్వం వివరణాత్మక సమాచారాన్ని లేదు కానీ.. కేంద్ర ఉద్యోగుల అంచనాలను పెంచేలా కొన్ని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వేతన సంఘం సిఫార్సులు అమలు చేసిన తర్వాత ఉద్యోగుల జీతం భారీగా పెరిగే ఛాన్స్ ఉంది. దీనితో పాటు ఆగిపోయిన కరువు భత్యం కూడా త్వరలో విడుదలకానుంది..

### కరువు భత్యం ఎంత?

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుతం 53 శాతం కరువు భత్యం (%ణూ%) లభిస్తోంది. 8వ వేతన సంఘం అమలుకు ముందు కేంద్ర ఉద్యోగులకు మరో రెండు కరువు భత్యాలు లభిస్తాయి. రెండుసార్లు 4-3 శాతం పెరుగుదల ఉంటే అప్పుడు భత్యం 60 శాతానికి పెరుగుతుంది. దీని అర్థం కొత్త వేతన సంఘం సిఫార్సులు అమలు చేశాక కరువు భత్యం సుమారు 60 శాతానికి చేరుకుంటుంది.

### ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ అంటే?

7వ వేతన సంఘంలో ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 2.57గా ఉంది. దీని ప్రకారమే కనీస వేతనం పెరుగుతుంది. (6వ వేతన సంఘం) లో లెవల్ 1 ఉద్యోగుల కనీస జీతం రూ. 7వేలుగా ఉండేది. 7వ వేతన సంఘంలో అది రూ. 18వేలకి చేరుకుంది. డీఏ, హెచ్ ఆర్ ఏ, ట్రావెల్ అలవెన్స్, ఇతరత్రా ప్రయోజనాలు కలిపి మొత్తం రూ. 36,020లకు పెరిగింది.

### ఈసారి ఫిట్‌మెంట్ 2.86కి పెంపు?

8వ వేతన సంఘంలో ఫిట్‌మెంట్ 2.86కి పెంచబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే లెవల్ 1లో మూల వేతనం రూ. 18వేలు ఉన్నవారికి జీతం అమాంతం రూ. 51,480కి పెరుగుతుంది. ఇదే మాదిరి ఇతర లెవెల్స్ ఉద్యోగులకు జీతం, పెన్షన్ గణనీయంగా పెరుగుతాయి.

### త్వరలో అధికారిక ప్రకటన

ఎనిమిదవ వేతన సంఘం ఛైర్మన్, సభ్యుల పేర్ల ప్రకటన కమిషన్ పరిగణించే అంశాలకు సంబంధించిన సమాచారం త్వరలో విడుదలవుతుంది. కాగా, ఏడవ వేతన సంఘం 2016లో ఏర్పడింది. 2026 జనవరి 21 లో 8వ వేతన సంఘం సిఫార్సులు అమలులోకి వస్తాయి. ఈ మధ్యలోనే రెండుసార్లు డీఏ పెంచే ఛాన్స్ ఉందని సమాచారం. కొత్త వేతన సంఘం సిఫార్సుల ప్రకారం కేంద్ర ఉద్యోగుల వేతన స్కేళ్లు, కరువు భత్యాలు వచ్చే ఏడాది చివరి నుంచి భారీగా పెరగబోతున్నాయి. దీని ద్వారా లెవల్ 1 నుంచి లెవల్ 10 వరకు ఉన్న దాదాపు 50 లక్షల మంది కేంద్ర ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది.

# దేశంలో పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగితపై కీలక నివేదిక..




దేశంలో పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగిత గురించి నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ ఓ నివేదికను ఇచ్చింది. ఈ క్రమంలో పురుషుల్లో ఏ మేరకు నిరుద్యోగ రేటు ఉంది, మహిళల్లో ఎంత ఉందనే వివరాలను ఇక్కడ తెలుసుకుందాం.

దేశంలో పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగితపై కీలక నివేదిక..భారతదేశంలో నిరుద్యోగిత గురించి నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ కీలక వివరాలను ప్రకటించింది. ఈ నివేదిక ప్రకారం దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 15 ఏళ్ల, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారి నిరుద్యోగ రేటు 2024 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో 6.4 శాతానికి తగ్గింది. ఇది గత సంవత్సరం ఇదే కాలంలో నమోదైన 6.5 శాతం కంటే తక్కువగా ఉండటం విశేషం. నిరుద్యోగ రేటు అనేది కార్మిక శక్తిలో నిరుద్యోగుల శాతాన్ని సూచిస్తుంది. ఇది 25వ పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ద్వారా వెల్లడైంది.

# ఛాంపియన్స్ ట్రోఫీకి రంగం సిద్ధం

- నేటినుండి ప్రతిష్టాత్మక టోర్నీ షురూ
- పాకిస్థాన్ వేదికగా ప్రారంభం కానున్న మెగా టోర్నీ
- నెట్స్ లో తీవ్రంగా శ్రమిస్తూ ప్రాక్టీస్ చేస్తోన్న ఇండియా
- రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లకు ఆఖరు ఐసీసీ టోర్నీ!!




గంభీర్ కు కీలకం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీ ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీకి రంగం సిద్ధమైంది. పాకిస్థాన్ వేదికగా ఈ మెగా టోర్నీ జరగనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే క్రికెట్‌ను మరింత ఆసక్తికరంగా మార్చనుంది. పాకిస్తాన్ ఈ మెగా టోర్నమెంట్‌ను నిర్వహిస్తుండగా, భారతదేశం తన మ్యాచ్‌లను యుఎఇలో ఆడనుంది. ఎనిమిది జట్లు రెండు గ్రూపులుగా విడిపోయి సెమీ-ఫైనల్ బెర్త్ కోసం పోటీపడ తాయి. టై బ్రేకింగ్ నిబంధనలతో పాటు, ఆసక్తిక రమైన మ్యాచ్‌ల కారణంగా ఈ టోర్నమెంట్ క్రికెట్ అభిమానులకు గొప్ప అనుభూతిని అందించనుంది. 017 తర్వాత తిరిగి 2025లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ కోసం క్రికెట్ ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ఈ వన్డే ఫార్మాట్ టోర్నమెంట్‌లో ఎనిమిది అత్యుత్తమ జట్లు పోటీపడనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్స్ పాకిస్తాన్ ఈసారి ఈ మెగా ఈవెంట్‌ను ఆతిథ్యం ఇస్తోంది. ఈ టోర్నమెంట్ 2025 ఫిబ్రవరి 19న కరాచీలో పాకిస్తాన్ %జం% న్యూజిలాండ్ మ్యాచ్‌తో ప్రారంభం కానుంది. భారత జట్టు తన మొదటి మ్యాచ్ ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో దుబాయ్‌లో ఆడనుంది. భారతదేశం తన అన్ని మ్యాచ్‌లను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)లో ఆడుతుండటం విశేషం. మరోవైపు ఇటీవల కాలంలో ఏ టోర్నీకి లేనన్ని వివాదలు ఈ టోర్నీని చుట్టుముట్టాయి. ముఖ్యంగా భారత జట్టు పాక్ లో పర్యటించడంపై పీఠముడి బిగుసుకుంది. ఎట్టకేలకు ఐసీసీ జోక్యం చేసుకుని, హైబ్రీడ్ మోడల్లో ఈ టోర్నీని నిర్వహిస్తోంది. అంటే భారత్ ఆడే మ్యాచ్ లు మాత్రం దుబాయ్ లో మిగతా జట్ల మ్యాచ్ లు పాక్ లోనే జరుగుతాయి. ఇక ఈ ఫార్మాట్ విజయవంతమైతే మరికొంతకాలం వన్డే క్రికెట్ మనుగడ సాగిస్తోంది. ఇప్పటికే చిన్న చితకా జట్లు తప్ప పెద్ద జట్లు వన్డేలను ఎక్కువగా ఆడటం లేదు. గతేడాది భారత్ కేవలం 3 వన్డేలు మాత్రమే ఆడటం గమనార్హం. కాసులు కురిపించే పొట్టి క్రికెట్ తోపాటు క్రేజ్ ఏమాత్రం తగ్గని టెస్టుల నిర్వహణకే బీసీసీఐ, క్రికెట్ ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డులు మొగ్గు చూపుతున్నాయి. ఐదేసి మ్యాచ్ ల చొప్పున టీ20లు, టెస్టు సిరీస్ లను నిర్వహిస్తున్న ఈ బోర్డులు.. వన్డేలను మాత్రం తూతూమంత్రంగా మూడు మ్యాచ్ లతో సిరీస్ లను నిర్వహిస్తున్నాయి. మెగాటోర్నీ విఫలమైతే వన్డేలను కూడా రెగ్యులర్ గా చూసే అవకాశముంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అభిమానులు వన్డేల పట్ల అంత ఆసక్తితో లేరు. ఈ మెగాటోర్నీ ద్వారా ఏదైనా అద్భుతాలు జరుగుతాయో చూడాలి. కాగా టీమిండియా మ్యాచులు దుబాయ్ లో జరగనున్నాయి. ఈ ట్రోఫీని ఎలాగైనా నెగ్గాలని పట్టుదలతో దుబాయ్ లో అడుగుపెట్టిన భారత జట్టు సాధన ప్రారంభించేసింది. గత రెండు రోజుల నుంచి నెట్స్ లో తీవ్రంగా శ్రమిస్తూ ప్రాక్టీస్ చేస్తోంది. అయితే కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, మహ్మద్ షమి, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, శ్రేయస్ అయ్యర్ వంటి స్టార్ ప్లేయర్స్ ఈ ఛాంపియన్స్ ట్రోఫీ బరిలో దిగనున్నారు. కానీ గత కొంత కాలంగా వీరంతా నిలకడగా రాణించలేకపోతున్నారు. రీసెంట్ గానే ఇంగ్లాండ్ పై వన్డే సిరీస్ తో పాటు రంజీ ట్రోఫీతో కాస్త ఫామ్ లోకి వచ్చారు. ఈ క్రమంలోనే ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ కోసం జట్టులోని ప్రతీ ఆటగాడు సాధనలో తీవ్రంగా చెమటోడ్చుతున్నారు. వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ కేఎల్ రాహుల్ భారీ షాట్లు బాదడంపై ఫోకస్ పెట్టాడు. ప్రతీ బంతినీ సిక్స్ బాదేందుకు ప్రయత్నించాడు. 5 లేదా 6వ స్థానంలో అతడు బరిలోకి దిగే అవకాశం ఉంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు పేసర్ మహ్మద్ షమి, అర్ష్‌దీప్ సింగ్ బంతులు సంధించారు. ఆ తర్వాత శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్య ఆడారు. శ్రేయస్ పవర్ హిట్టింగ్‌పై బాగా ఫోకస్ పెట్టాడు. ఆదివారం ప్రాక్టీస్ సెషన్ లో హార్దిక్ పాండ్య బాదిన బంతి తగిలి గాయపడిన పంత్.. సోమవారం నెట్ సెషన్ లో అసౌకర్యంగా కనిపించాడు. వికెట్‌కీపింగ్, ఫీల్డింగ్ ప్రాక్టీస్ చేయలేదు. బ్యాటింగ్ కూడా అంతగా చేయలేకపోయాడు. మరోవైపు రోకోగా పేరు గాంచిన భారత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లకు ఇదే ఆఖరు ఐసీసీ టోర్నీగా నిలవనుంది. ఇప్పటికే వీళ్ల ఫామ్, ఆటతీరు అంతంతమాత్రంగా ఉండటంతో మరో ఐసీసీ టోర్నీలో బరిలోకి దిగే అవకాశం లేదని తెలుస్తోంది. వచ్చే ఏడాది 2026 టీ20 ప్రపంచకప్ ఉన్నా, ఆ ఫార్మాట్ కు వీరిద్దరూ ఇప్పటికే గుడ్ బై చెప్పారు. ఇక వన్డే ప్రపంచకప్ 2027లో ఉన్నా, అప్పటివరకు ఫామ్ కాపాడుకుని, ఇదే ఉత్సాహంతో వీరిద్దరూ బరిలోకి దిగేది డౌటే. అప్పటికి రోహిత్ 40వ పడిలోకి చేరుకోగా, కోహ్లీ 39వ పడిలోకి ప్రవేశిస్తాడు. దీంతో ఈ టోర్నీలో సత్తా చాటి, మరో ఐసీసీ టోర్నీని ముద్దాడాలని ఈ ద్వయం భావిస్తోంది. ఒకవేళ ఈ టోర్నీని భారత్ నెగ్గితే, వీరిద్దరి నుంచి ఆశ్చర్యకరమైన నిర్ణయాలు (రిటైర్మెంట్)లాంటివి కూడా రావచ్చు. గతేగాది న్యూజిలాండ్, ఆస్ట్రేలియా జట్ల చేతిలో చావుదెబ్బ తిన్న భారత్.. ఈ ఏడాది ఇంగ్లాండ్ పై లిమిటెడ్ ఓవర్ల క్రికెట్ సిరీస్ ల్లో సత్తా చాటింది. ప్రస్తుతానికి గంభీర్ పరిస్థితి బాగానే ఉన్నా, మెగాటోర్నీలో టీమ్ విఫలమైతే మాత్రం అతని భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. గతేడాది ప్రదర్శనపై ఇప్పటికే గంభీర్ పై వ్యతిరేకత రాగా, ఈ మెగాటోర్నీలో స్థాయికి తగ్గ ఆటతీరు ప్రదర్శించడం తప్పనిసరి. లేకపోతే అతనిపై వేటు తప్పకపోవచ్చు. ఈ టోర్నీలో జట్ల విషయానికొస్తే, బలహీన జట్టుతో ఆస్ట్రేలియా బరిలోకి దిగుతోంది. ఐసీసీ టోర్నీ అంటే రెచ్చిపోయే ఈ జట్టును ఏమాత్రం తక్కువ అంచనా వేయకూడదు. గత కొంతకాలంగా ఆటతీరుతో విమర్శల పాలవుతున్న ఇంగ్లాండ్.. వన్డేల్లో ప్రమాదకరమైన జట్టు. హిట్టర్లతో నిండిన ఈ జట్టు తమదైన రోజున ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తుంది. సౌతాఫ్రికా బలంగానే ఉన్నా, బ్యాడ్ లక్కును జేబులో పెట్టుకుని తిరుగుతుంది. ఈ సారైన ఐసీసీ టోర్నీని దక్కించుకోవాలని భావిస్తోంది. ఆఫ్గానిస్థాన్ మ్యాగ్జిమం నాకౌట్ వరకు చేరవచ్చు.

ఆతిథ్య పాక్.. బలహీనంగానే కనిపిస్తున్నా.. సొంతగడ్డ అనుకూలత కలిసి రావచ్చు. అస్థిరమైన ఆటతీరుకు కేరాఫ్ అడ్రస్ అయిన పాక్.. ఎప్పుడెలా ఆడుతుందో చెప్పడం కష్టం. న్యూజిలాండ్ ఇటీవల మంచి ఆటతీరును కనబరుస్తున్న ఫైనల్లో తడబడే అలవాటుంది. ఈ బలహీనతకు చెక్ పెట్టాలని భావిస్తోంది. ఆఫ్గాన్ లాగే ఆటలో అరటిపండులా ఈ జట్టును పేర్కొనవచ్చు. మ్యాగ్జిమం నాకౌట్ కు చేరే అవకాశముంది, కానీ కష్టమే. ఇక టైటిల్ ను దక్కించుకోడానికి అన్ని రకాలుగా భారత్ కు అవకాశాలున్నాయి. పటిష్టమైన బ్యాటింగ్, బౌలింగ్ లైనప్, జట్టు నిండా ఆల్ రౌండర్లు, ఒకే వేదిక పై టోర్నీ అంతా ఆడటం, జట్టంతా సూపర్ ఫామ్ లో ఉండటం సానుకూలాంశాలు. అయితే స్థాయికి తగ్గ ఆటతీరు ప్రదర్శిస్తే టోర్నీని ఈజీగా కైవసం చేసుకుంటుంది.

# రజత్ ను కెప్టెన్ గా నియమించడం సమర్ధనీయమే

## మాజీ క్రికెటర్ కమ్ కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్




రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) తాజాగా తమ కెప్టెన్ ను ప్రకటించిన సంగతి తెలిసిందే. 2024 మెగావేలానికి ముందు ఆటగాళ్లను విడిచి పెట్టి విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్, యశ్ దయాల్ లను రిటైన్ చేసుకుంది. ఇప్పుడు రిటైన్ చేసుకున్న ఆటగాళ్లలో రజత్ ను కెప్టెన్ గా ప్రకటించి, అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. నిజానికి గతేడాది కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ ను రిలీజ్ చేసినప్పుడే కోహ్లీని కెప్టెన్ గా ప్రకటిస్తారని అందరూ గెస్ చేశారు. అందరి అంచనాలను తల కిందులు చేస్తూ, రజత్ ను కెప్టెన్ గా ప్రకటించింది టీమ్ యాజమాన్యం. ఇక ఆర్సీబీ తీసుకున్న నిర్ణయాన్ని మాజీ క్రికెటర్ కమ్ కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ సమర్థిస్తున్నాడు. ఈ నిర్ణయం కోహ్లీకి మేలు చేస్తుందని వ్యాఖ్యానించాడు. తనపై ఎలాంటి ఒత్తిడి లేకుండా క్రికెట్ ఆడగలడని తెలిపాడు. గతేడాది టీ20ఐలకు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ ఆసక్తికరంగ ఉండబోతుంది వ్యాఖ్యానించాడు. భారత టెస్టు, వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ, కోహ్లీలు భారత క్రికెట్ కు బ్రాండ్ల వాంటివారని, వచ్చే ఐపీఎల్ సీజన్లో ఇద్దరిపై కెప్టెన్సీ భారం లేకపోవడంతో స్వేచ్ఛగా ఆడతారని మంజ్రేకర్ తెలిపాడు. వీరిద్దరూ గతేడాది టీ20ఐల నుంచి నిష్క్రమించారని, దీంతో మరింతగా ఫియర్ లెస్ క్రికెట్ ఆడతారని విశ్లేషించాడు. ఇక ఐపీఎల్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టుకు ఉన్న క్రేజ్ గురించి తెలిసిందే. 17 సీజన్లుగా ఆడుతున్న ఒక్క టైటిల్ గెలవకపోయినా, ప్రతి ఏడు ఫ్యాన్ బేస్ పెరుగుతుందే తప్ప తరగడం లేదు. ముఖ్యంగా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆ జట్టు తరపున ఆడుతుండటంతో సీజన్ జరుగుతున్న పుడల్లా ఈ సాలా కప్ నమ్దే అనే స్లోగన్ వినిపించడం పరిపాటిగా మారిపోయింది.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
బుధవారం 19 ఫిబ్రవరి 2025

# భాగ్యశ్రీకి వరుస ఆఫర్లు



ఔరా అనిపించే ఔరంగబాద్ అందం భాగ్యశ్రీ బోర్సే బంపర్ ఆఫర్ కొట్టేసింది. తమిళ అగ్ర కథానాయకుడు సూర్య సరసన నటించే ఛాన్స్ ఈ ముద్దుగుమ్మని వరించినట్టు చెన్నై మీడియాలో బలంగా వార్తలొస్తున్నాయి. సూర్య కథానాయకుడిగా తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటైర్టైన్మెంట్స్ సంస్థ ఓ చిత్రాన్ని నిర్మించనుంది. జీవీ ప్రకాష్‌కుమార్ సంగీత దర్శకుడు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా ఖాయం అయ్యిందట. మే నెలలో షూటింగ్ మొదలు కానున్నట్టు సమాచారం. తొలి సినిమా 'మిస్టర్ బచ్చన్' ఫలితం ఎలా ఉన్నా.. భాగ్యశ్రీబోర్సే మాత్రం అందంతో మార్కులు కొట్టేసి యూత్‌ని కట్టిపడేసింది. అందుకే ఈ ముద్దుగుమ్మకు అవకాశాలు క్యూ కట్టాయి. ప్రస్తుతం సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతున్న 'కాంత' సినిమాలో హీరోయిన్‌గా చేస్తున్నది భాగ్యశ్రీబోర్సే. రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్ఘీస్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి. రామ్ పోతినేని హీరోగా 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' ఫేం మహేశ్‌బాబు తెరకెక్కిస్తున్న చిత్రంలోనూ భాగ్యశ్రీనే కథానాయిక విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న 'కింగ్‌డమ్'లోనూ భాగ్యశ్రీనే హీరోయిన్.

## ఫౌజీలో యువరాణిగా అలియాభట్



అగ్ర కథానాయకుడు ప్రభాస్, హను రాఘవపూడి కాంబోలో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఫౌజీ అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా ఇమాన్ ఎస్మాయిల్ నటిస్తుంది. ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ నిర్మించనున్న ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నట్లు సమాచారం. అందుకే ఈ మూవీ టైటిల్ 'ఫౌజీ' అయితే బావుంటుందని బృందం భావిస్తున్నది. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగే కథతో రానుండగా బ్రిటీష్‌వారి సైనికుడిగా ఇందులో ప్రభాస్ కనిపించనున్నారట. విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమాకు బాణీలు సమకూరుస్తున్నారు. అయితే ఈ సినిమాకు సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో కీలకమైన బ్రిటిష్ యువరాణి పాత్రలో బాలీవుడ్ నటి ఆలియా భట్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. యువరాణి పాత్ర ఈ సినిమాలో కీలకం కావడంతో.. ఆలియా భట్‌ని తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.

## అల్లు అర్జున్‌తో రొమాన్స్ చేయనున్న జాన్వీకపూర్



ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ నటించిన పుష్ప-2 మూవీ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. పుష్ప తర్వాత బన్నీ ఏం సినిమా చేయబోతున్నాడనే చర్చ సాగుతున్నది. సమాచారం మేరకు అల్లు అర్జున్ త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో ఓ సినిమా చేయనున్నాడనే వార్త తెగ వైరల్‌గా మారింది. అయితే, ఈ ప్రాజెక్టు కాస్త ఆలస్యమయ్యే అవకాశం ఉందని.. ఈ మూవీని పక్కన పెట్టి బన్నీ తమిళ ప్రముఖ దర్శకుడు అట్లీతో సినిమా చేయనున్నాడని ప్రచారం జరుగుతున్నది. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ, అలనాటి అందాల తార శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్‌ను హీరోయిన్‌గా తీసుకోనున్నట్లు తెలుస్తున్నది. చాలారోజులుగా బన్నీతో అట్లీ సినిమా చేయాలనుకుంటున్నాడు. ఇద్దరి కాంబోలో హై యాక్షన్ సినిమా తెరకెక్కించనున్నట్లు టాక్ నడుస్తున్నది. త్వరలోనే వివరాలను ప్రకటించనున్నారు. ఇక అల్లు అర్జున్‌తో జాన్వీ కపూర్ రొమాన్స్ చేయనున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఈ విషయంపై ఇప్పటి వరకు ఎవరూ అధికారిక ప్రకటన చేయలేదు.

జాన్వీ కపూర్ తెలుగులో జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' మూవీతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది.

## పరమేశ్వరన్‌కు 'డ్రాగన్' బర్త్‌డే గిఫ్ట్ అయ్యేనా..?



మలయాళ చిత్రం 'ప్రేమమ్'తో 2015లో చిత్రసీమలోకి అడుగుపెట్టిన అనుపమా పరమేశ్వరన్ ఈ దశాబ్ద కాలంలో దక్షిణాది భాషా చిత్రాలన్నింటిలోనూ నటించి నటిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. మలయాళ సినిమాల్లో తొలిసారి నటించినా... ఆ తర్వాత సంవత్సరమే 'అ...ఆ'తో తెలుగు రంగంలోకి అడుగపెట్టింది. అంతేకాదు... మలయాళంలో 'ప్రేమమ్'లో చేసిన పాత్రనే తెలుగు రీమేక్ లోనూ చేసింది. 'అగరొత్తుల కురులే వలగ విసిరేసి' కుర్రకారు గుండెల్లో సెగలు రేపింది. అదే యేడాది 'కోడి' మూవీతో కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. దిల్ రాజ్ బ్యానర్ లో రూపుదిద్దుకున్న 'శతమానం భవతి' చిత్రం అనుపమా పరమేశ్వరన్ కు మంచి విజయాన్నే కాదు చక్కని పేరూ తెచ్చిపెట్టింది. ఈ సినిమా జాతీయ స్థాయిలో ఉత్తమ వినోదాత్మక చిత్రం అవార్డుతో పాటు రాష్ట్ర స్థాయిలో ఐదు నంది అవార్డులనూ గెలుచుకుంది. ఆ తర్వాత అనుపమా తెలుగులో చేసిన చిత్రాలేవీ పెద్దంత కమర్షియల్ సక్సెస్ సాధించలేదు. కానీ తమిళ రీమేక్ వచ్చిన 'రాక్షసుడు' ఫర్వాలేదనిపించింది. ఇక మూడేళ్ళ క్రితం వచ్చిన 'రౌడీ బాయ్స్' నుండి అనుపమా కాస్తంత గ్లామర్ ట్రీట్ ఇవ్వడం మొదలెట్టింది. అప్పటి వరకూ పక్కింటి అమ్మాయిలా కనిపించిన అనుపమా కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ గా మారిపోయింది. 'కార్తికేయ -2'లో పద్ధతి గల పాత్ర చేసినా... 'టిల్లు స్క్వేర్'లో లిప్ లాక్స్ తో సందడి చేసేసింది. గ్లామర్ పాత్రలకు అనుపమా న్యాయం చేస్తుందని ఆ సినిమా నిరూపించింది. పద్ధతిగల పాత్రల మీదుగా అందాల ఆరబోతకు జండా ఊపేసిన అనుపమా పరమేశ్వరన్ 'బట్లర్ ఫ్లై' వంటి లేడీ ఓరియంటెడ్ థ్రిల్లర్ మూవీలోనూ నటించింది. అలానే థాట్ ప్రొవోకింగ్ షార్ట్ ఫిల్మ్స్ సైతం చేసింది. ఇప్పుడు కూడా తెలుగులో 'పరదా' సినిమాలో అర్థవంతమైన పాత్రను పోషించింది. ఇవే కాకుండా 'బైసన్', లాక్ డౌన్, పెట్ డిటెక్టివ్, మరీచిక' వంటి సినిమాలలో అనుపమా నటిస్తోంది. ఫిబ్రవరి 21న రాబోతున్న 'డ్రాగన్'లో అనుపమా పరమేశ్వరన్... ప్రదీప్ రంగనాధన్ సరసన నటించింది. ఇది కూడా యూత్ ఫుల్ ఎంటర్ టైనరే! 'లవ్ టుడే'తో ఇప్పటికే యూత్ ను అట్రాక్స్ చేసిన ప్రదీప్ రంగనాథన్ లేటెస్ట్ మూవీ 'డ్రాగన్' కూడా హిట్ అయితే... అది అనుపమకు అభిమానులు ఇచ్చిన బర్త్ డే గిఫ్ట్ అనుకోవచ్చు.

## కమల్‌ను ఆదుకున్న ఇళయరాజా



ఇసై జ్ఞాని ఇళయరాజా బహుముఖ ప్రజ్ఞాశాలి. కమల్ హాసన్ సొంత అన్నలాగా భావిస్తారు. కమల్ హాసన్ స్టార్ గా ఎదిగే క్రమంలో ఘనవిజయం సాధించిన అనేక చిత్రాలు ఇళయరాజా స్వరకల్పనలో వెలుగు చూశాయి. కమల్ హాసన్ తమ 'రాజ్ కమల్' బ్యానర్ పై రూపొందించిన పలు చిత్రాలకు ఇళయరాజా స్వరాలతోనే సాగారు. కమల్ నిర్మాతగా రూపొందిన తొలి చిత్రం 'రాజాపారవై'కి, ఆ సినిమా తెలుగు వర్షన్ 'అమవాస్య చంద్రుడు' కు కూడా ఇళయరాజానే స్వరకల్పన చేశారు. ఆ తరువాత కమల్ నిర్మించిన చిత్రాలలో 'సతి లీలావతి' వరకు ఇళయరాజానే బాణీలు కట్టారు. 'ద్రోహి' సినిమాలకు కమల్ వేరే మ్యూజిక్ డైరెక్టర్స్ తో సాగారు. అలాగే తన దర్శకత్వంలో నిర్మించి, నటించిన 'హే రామ్' చిత్రానికి తొలుత ప్రఖ్యాత వయొలినిస్ట్ ఎల్.సుబ్రహ్మణ్యంతో మ్యూజిక్ కంపోజ్ చేయించారు కమల్. మరి టైటిల్స్ లో ఇళయరాజా పేరు కనిపిస్తుంది కదా! అదెలా అంటే అక్కడే ఉంది అసలు కథ. కమల్ హాసన్ సూచనల మేరకు ఎల్.సుబ్రహ్మణ్యం 'హే రామ్'కు బాణీలు కట్టారు. సుబ్రహ్మణ్యం స్వరాలతోనే సాగిన పాటలను కూడా చిత్రీకరించారు. అయితే ఫైనల్ సౌండ్ మిక్సింగ్ కు వచ్చే సరికి సుబ్రహ్మణ్యం పేచి పెట్టారు. తనకు కోటి రూపాయలు ఇస్తేనే చేస్తానని అన్నారు. సినిమా పూర్తయ్యే సమయానికి అంత సొమ్మును ఒక్క సంగీత దర్శకునికే చెల్లించే పరిస్థితి కమల్ వద్ద లేదు. దాంతో తాను అన్నగా అభిమానించే ఇళయరాజా వద్దకు వెళ్ళారు కమల్. సుబ్రహ్మణ్యం బాణీలతో రూపొందిన పాటల చిత్రీకరణ కూడా పూర్తయిందని, వాటిని తొలగించి, ఇళయరాజా ట్యూన్స్‌తో రూపొందే పాటలను మళ్ళీ షూట్ చేస్తానని కమల్ అన్నారు. అయితే మళ్ళీ అది కమల్‌కు ఖర్చుతో కూడుకున్న పని అవుతుంది కదా అని ఇళయరాజా ఓ ఆలోచన చేశారు. తెరకెక్కించిన ఆ పాటలను తొలగించకుండానే, సుబ్రహ్మణ్యం మ్యూజిక్ ఉపయోగించకుండా తన స్వరాలతో పాటలు కంపోజ్ చేస్తానని ఇళయరాజా తెలిపారు. అలా కమల్‌కు ఖర్చు పెరగకుండా ఇళయరాజా ఆదుకున్నారు.

Printed Published and owned by Polagoni Rajesh ,Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510.at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,www.saisuryaa. com.mail :saisuryaadaily@gmail.com